



# విజయభాను






విశాఖపట్నం, బుధవారం 06-12-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 83 పేజీలు : 8 వెల : 1 రూపాయి



## బాబ్రీమసీదు - రామజన్మభూమి

# సుప్రీం తీర్పు

**కేసు విచారణ ఫిబ్రవరి 8కి వాయిదా**

న్యూఢిల్లీ: రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదం కేసు తదుపరి విచారణను సుప్రీంకోర్టు ప్రత్యేక బెంచ్ 2018 ఫిబ్రవరి 8కి వాయిదా వేసింది. రామజన్మభూమి-బాబ్రీ మసీదు కేసు తుది విచారణ సుప్రీంకోర్టులో మంగళవారం ప్రారంభమైంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా నేతృత్వంలో జస్టిస్ అశోక్ భూషణ్, అబ్దుల్ నజీర్‌తో కూడిన త్రిసభ్య బెంచ్ విచారణ ప్రారంభించింది. రామజన్మభూమి న్యాస్ తరపు హరీష్ సాల్వే, సున్నీ వక్ఫ్ బోర్డు తరపున కపిల్ సిబ్బల్, రాజీవ్ ధావన్, దుష్యంత్ దవే వాదనలు వినిపించారు. విస్తృత ధర్మాసనం ఏర్పాటును హరీష్ సాల్వే వ్యతిరేకించారు. కోర్టు వెలుపల జరిపే రాజకీయాలను (సంప్రదింపుల ప్రక్రియను) సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకోరాదన్నారు.

కపిల్ సిబ్బల్ తన వాదన వినిపిస్తూ, రామాలయం నిర్మాణం 2014 బీజేపీ మేనిఫెస్టోలో ఉందని, ఆ ఉచ్చుల్లో కోర్టు పడరాదని ఆయన తరువాయి 2లో

## విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుపై అన్ని పార్టీలూ మద్దతివ్వాలి

- అందుకోసమే ప్రైవేటు మెంబర్ బిల్ ప్రతిపాదించా
- ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు



శ్రీకాకుళం: విశాఖ రైల్వే జోన్ కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచటానికే ప్రైవేటు మెంబర్ బిల్ ప్రతిపాదించానని ఎంపీ రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. ఈ శీతాకాల తరువాయి 2లో

## విశాఖ జిల్లాలో మావోయిస్టుల దుశ్చర్య



విశాఖపట్నం: విశాఖ పట్నం జిల్లాలో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడ్డారు. జిల్లాలోని పెద్దబయలు మండలం గుండెలం వద్ద మంగళవారం ల్యాండ్ మైన్‌ను పేల్చివేశారు. పోలీసులే లక్ష్యంగా ఈ ఘటనకు పాల్పడ్డారు. గుండెలం వద్ద మంగళవారం తెల్లవారు జామున పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఇదే అదనుగా భావించిన మావోయిస్టులు ల్యాండ్‌మైన్‌ను పేల్చారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఎదురు కాల్పులు జరిపారు. మావోయిస్టులు, పోలీసుల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.


## కుక్కలు చింపిన విస్తరిలా పోలవరం



- గడ్కరీ మాటలతో పోలవరం పూర్తి కాదని తేలిపోయింది
- టీడీపీ, బీజేపీ డ్రామాలాడుతున్నాయి
- ఏపీసీసీ చీఫ్ ఎన్ రఘువీరా రెడ్డి స్పష్టీకరణ

ఢిల్లీ : కేంద్ర జలవనరుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ మాటలతో 2018 కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తికాదని తేలిపోయిందని ఏపీసీసీ చీఫ్ ఎన్ రఘువీరా రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఏపీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేవీపీ రామచంద్రరావు, పల్లంరాజు, తదితరులతో కలసి తరువాయి 2లో

## నిస్పృహలో యువత



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో యువత నిస్పృహలో ఉందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. వారిని జాగృతం చేసేందుకు చలో రే చలో గీతాన్ని విడుదల చేస్తున్నట్లు చెప్పారు. బుధవారం నుంచి తెలుగు రాష్ట్రాల్లో మూడు విడతలుగా పర్యటించాలని ఆయన నిర్ణయించారు. తొలి విడత పర్యటనలో సమస్యల పరిశీలన, అధ్యయనం, వాటిని అవగాహన చేసుకోనున్నారు. రెండో విడత పర్యటనలో సమస్యల పరిష్కారంపై ప్రభుత్వంతో చర్చలు జరపనున్నారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో మూడో విడత పర్యటన పోరాటానికి వేదిక కానుందని ఆయన ఓ తెలిపారు.

## రాష్ట్రపతి పర్యటనకు వర్సిటీ సిద్ధం

**వీసీ ఆచార్య జి. నాగేశ్వర రావు**



ఆంధ్రా యూనివర్శిటీః భారత రాష్ట్రపతి పర్యటను వర్సిటీని సిద్ధం చేస్తున్నట్లు వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. ఈ నెల 7వ తేదీన మద్యాహ్నం వర్సిటీలో జరిగే రాష్ట్రపతి పర్యటనపై మంగళవారం జిల్లా అధికారులతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, పోలీస్ కమీషనర్ యోగానంద్‌లతో రాష్ట్రపతి పర్యటనపై చర్చించారు. రాష్ట్రపతి పర్యటన మొత్తం ఏయూ స్నాతకోత్సవ మందిరంలో చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. నిర్వహించే కార్యక్రమాలు, ఏర్పాట్లను వీసీ వివరించారు. పోలీసులు, జిల్లా యంత్రాంగం తీసుకోవలసిన చర్యలను ఆయన వివరించారు. వర్సిటీ పరంగా అవసరమైన ఏర్పాట్లను సీపీ, కలెక్టర్ వర్సిటీ అధికారులకు తెలియజేశారు. సమన్వయంతో పనిచేస్తూ పర్యటనను విజయవంతం చేయాలని నిర్ణయించారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ తరువాయి 2లో

## పెట్టుబడులతో రండి

- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మేమే ముందున్నాం
- కియా మోటార్స్‌ను అడగండి...
- ఏపీ సమర్థత ఏంటో చెబుతుంది
- ద.కొరియా పర్యటనలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



బుసాన్: దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు బుసాన్‌లో బిజినెస్ సెమినార్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో ఏర్పాటు చేసే పరిశ్రమలకు 21 రోజుల్లో సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతులు ఇస్తున్నామని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ముందున్నామని చెప్పారు. ఏపీలో ఎప్పుడూ పెట్టుబడులకు స్నేహపూర్వక వాతావరణం ఉంటుందని, ఏపీకి సీఎన్‌బీసీ 'స్టేట్ ఆఫ్ ద ఇయర్' పురస్కారం వచ్చిందని బాబు తెలిపారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు అయిందని, మూడేళ్లలో 26 పురస్కారాలను గెలుచుకున్నామని ఆయన పేర్కొన్నారు. కియా మోటార్స్‌ను అడగండి... ఏపీ సమర్థత ఏంటో చెబుతుందని అన్నారు. ఏపీలో ఉత్తమ పారిశ్రామిక విధానం అమలులో ఉందని, పెట్టుబడులకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అత్యుత్తమ తరువాయి 2లో

## రాష్ట్రంలో న్యాయంలేదు, ధర్మం లేదు



పెద్ద వడుగూరు : చంద్రబాబు నాయుడు నాలుగేళ్ల పాలనను చూశారు. ఆయన నోటితోనే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని విన్నాం. మరో సంవత్సరంలో ఎన్నికలు జరగబోతున్నాయనే నేపథ్యంలో మనకు ఎలాంటి వార్త 2లో






## టేకిట్ ఈజీ



వాడి చేతిలో రాళ్ళు ఉత్తరకొరియా చేతిలో అణ్వస్త్రాలు ఉన్నట్టే ! ఎందుకొచ్చిన గొడవ అటు వెళ్దాం !!

## హిడెన్ ఛార్జీల పేరిట ఎస్‌బీఐ భారీ మోసం




- ఎస్‌బిఐ బ్రాంచ్‌లో మోసం
- వినియోగదారుడికి తెలియకుండానే తన ఖాతా నుంచి అకౌంట్ స్టేట్‌మెంట్ పేరిట పైసలు వసూలు
- కోర్టుకు వెళ్లిన వినియోగదారుడు
- కేసు నమోదు చేసిన పోలీసులు

హైదరాబాద్ : ప్రభుత్వరంగ బ్యాంకు్లు వినియోగదారుల ఖాతాల నుండి హిడెన్ (లెక్కలు చెప్పని) చార్జీల రూపంలో విపరీతంగా కట్ చేస్తున్నాయి. కొన్నిసార్లు డబ్బులు ఎందుకు కట్ చేస్తున్నారో బ్యాంకు అధికారులకే తెలియవు. ఇటీవల క్రిష్ణ మోహన్ శర్మ అనే వ్యక్తి ఖాతాలో నుంచి 150 రూపాయలు కట్ అయినట్లు ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. దీంతో వెంటనే అనుమానం వచ్చిన క్రిష్ణ మోహన్ శర్మ, తన ఖాతా ఉన్న ఎస్‌బీఐ బ్యాంకు ఏ.ఎస్.రావు నగర్ బ్రాంచ్‌కి వెళ్లి వివరణ కోరాడు. కానీ బ్యాంకు అధికారులు అతనికి నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. ఈ విషయంపై వెంటనే క్రిష్ణ మోహన్ శర్మ బ్యాంకింగ్ అంబుడ్స్‌మెన్‌కు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదుపై స్పందించిన బ్యాంక్ అధికారులు అకౌంట్ స్టేట్‌మెంట్ కోసం రూ.150 కట్ చేసినట్లు తెలిపారు.

అసలు తమ దగ్గర అకౌంట్ స్టేట్‌మెంట్ తీసుకోలేదని చెప్పినా అధికారులు పట్టించుకోలేదు సరి కదా ఏమైనా చేసుకోమంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. బ్యాంకు అధికారుల ఈ నిర్లక్ష్య పూర్వక సమాధానంపై అతను రిజర్వు బ్యాంకు తరువాయి 2లో

# వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ నేల దినోత్సవం



ఆలమూరు : స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వ్యవసాయశాఖ వారి ఆద్వర్యంలో మంగళవారం ప్రపంచ నేల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి కె.వి.ఎన్. రమేష్‌కుమార్ మాట్లాడుతూ థాయ్‌లాండ్ కింగ్ భూమి బోల్ అధుల్ యాదబ్ పుట్టిన రోజు సందర్భంగా డిసెంబర్-5వ తేదీన ప్రపంచ నేలదినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ముఖ్య ఉద్ధేశ్యం భూమి, భూమి చుట్టూ వున్న వాతావరణాన్ని కాపాడటం అని ఫుడ్ & అగ్రికల్చరల్ వారు తెలిపారు. రైతులు విచక్షణా రహితంగా ఎరువులను వాడకూడదని దీనివలన భూమిలో సేంద్రియ కార్బన్ తగ్గుతుందని, తద్వారా మానవుని మనుగడకు హానికరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి.టి.సి. దండంగి మమత, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు కొత్తూరి వీరన్ననాయుడు, మడికి సర్పంచ్ గుత్తుల సీతామహాలక్ష్మి, ఏఈఓ చిన్నం భువనేశ్వరి, ఎంపిఈఓలు మనోహర్, శ్రీలక్ష్మిలు, రైతులు పాల్గొన్నారు

# రైతులు భూసంరక్షణపై అవగాహన కల్గి ఉండాలి

## ఎమ్‌పిపి కోట చెల్లయ్య



రావులపాలెం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య అధ్యక్షతన ప్రపంచ నేల దినోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్తపేట వ్యవసాయ సంచాలకులు కె. బాబురావు హాజరై నేల ప్రాముఖ్యత, భూసార పరిరక్షణ, మట్టి నమూనాలను పరిరక్షించుట, సేంద్రీయ ఎరువుల వినియోగం, రసాయనిక ఎరువుల సమతుల్యత విషయాలపై అవగాహన కల్పించారు. ఎమ్‌పిపి కోట చెల్లయ్య మాట్లాడుతూ రైతులందరూ భూసారాన్ని పెంచుకొనుటకు సేంద్రీయ ఎరువులను రసాయనిక ఎరువులను సమతుల్యంతో వినియోగించి అధిక దిగుబడులను సాధించాలని సూచించారు. జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకొని వాటి ఫలితాలను ఆధారంగా సేంద్రియ, రసాయనిక ఎరువులను వాడి భూసారాన్ని పెంచి అధిక దిగుబడులను సాధించాలని అన్నారు. అనంతరం అర్హులైన రైతులకు జింక్, జిప్సం, బొరాన్ పూర్తి రాయితీతో అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిడిఓ వై ఉమా మహేశ్వర రావు, వైస్ ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్యవర్మ, దేవరపల్లి సర్పంచ్ గన్నవరపు వెంకటరావు, ఎమ్‌పిటిసి కొండేపూడి రామకృష్ణ, ఉపసర్పంచ్ కొవ్వూరి జగన్నాథరెడ్డి, ఎఈఓ ఎన్. నానిబాబు, ఎమ్‌పిఈఓ సి.హెచ్. మణికంఠ, వి. నందిని, ఎమ్‌పిఈఓ బి. షాలిని, కె. అన్నపూర్ణ, పి. వినోద్‌కుమార్, ఆత్మ ఎటిఎమ్ ఎమ్. నాగేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



*స్వచ్ఛశీధ సేవకుల దినోత్సవము సందర్భంగా పి.సత్య కుమార్, వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ సన్మానం చేస్తున్న ఆంధ్ర చైతన్య పార్టీ అధ్యక్షుడు రామానాయుడు కంటుభుక్త*

# వైభవంగా అంబలం పూజా

## -గురుస్వామికి ఘనంగా సన్మానం



గాజువాక: పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 48వ వార్డు పవనపుత్రనగర్‌లోని శ్రీశ్రీశ్రీ రాధా వేణు గోపాలస్వామి ఆలయం వద్ద స్వామి వియ్యపు వినయ్ కుమార్ ఆద్వర్యంలో గురుస్వామి గేదెల సత్యన్నారాయణ స్వామి పర్యవేక్షణలో మంగళవారం వైభవంగా అంబలం, పడి పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం గురుస్వామి గేదెల సత్యన్నారాయణ స్వామిని ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం విశాఖ అర్బన్ జిల్లా అధ్యక్షులు వియ్యపు సన్యాసిరావు పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దైవచింతన కల్గి వుండాలని తెలిపారు. అయ్యప్ప మాలధారణ, నియమాలు కష్టతరమైన అనేక మంది అయ్యప్పస్వామి కటాక్షంకోసం అయ్యప్ప మాలధారణ నకు భక్తులు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. అనేక సం. నుంచి అయ్యప్ప మాలను ధరించి ప్రతీ ఏడాది వైభవంగా అంబలం పూజ, పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న గురుస్వామి గేదెల సత్యన్నారాయణ, స్వామి వియ్యపు వినయ్ కుమార్‌లను అభినంధించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంతం నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వేలాదిగా అయ్యప్పస్వాములు, భవానీ దీక్షాపరులు, సుబ్రమణ్యదీక్షా పరులు పాల్గొన్నారు.

# బడి బయట పిల్లలు 89మంది గుర్తింపు

ఆలమూరు : సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో నవంబర్ 23 నుండి మండలంలో నిర్వహిస్తున్న మనబడికి పోదాం కార్యక్రమంలో మంగళవారం నాటికి 89మందిని బడిబయట పిల్లలను గుర్తించినట్లు ఎంఈఓ ఎన్.రామచంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ రామచంద్రరావు మంగళవారం జొన్నాడ గ్రామ ఆవాసప్రాంతాలలోని ఇటుకబట్టీలను సందర్శించి, బట్టీలలో పనిచేసే 11మంది పిల్లలను గుర్తించి అందులో నలుగురిని యాప్‌ద్వారా ఆన్‌లైన్ చేయగా, 7గురికి డేటా తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జొన్నాడ సిఆర్‌పి జి.శ్రీనివాసు, పార్ట్‌టైమ్ ఇనస్ట్రక్టర్లు వి.రామాంజనేయులు, డి.సత్య, డి.ఎన్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9న జాతీయ లోక్ అదాలత్

ఆలమూరు : ఈ నెల 9వ తేదీన స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి ఎమ్. సుబ్బారావు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలత్‌లో సెటిల్‌మెంట్, సివిల్, కాంపౌండబుల్, క్రిమినల్ మరియు ప్రిలిటిగేషన్ కేసులు పరిష్కరింపబడతాయని ఆయన అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌ని కక్షిదారులు, న్యాయవాదులు వినియోగించుకోవాలని లీగల్ సర్వీసెస్ ఛైర్మన్ ఎమ్. సుబ్బారావు తెలిపారు.

## మండల ప్రత్యక అధికారిగా చదువుల సుబ్రహ్మణ్యం

భీమునిపట్నం : స్థానిక వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ చదువుల సుబ్రహ్మణ్యంను భీమునిపట్నం మండల ప్రత్యక అధికారిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేసారు గతంలో పనిచేసిన మండల ప్రత్యకఅధికారి వున్న బి.సన్యాసినాయుడు భీమిలి జోన్ కమిషనర్‌గా బాద్యతలు చేపట్టారు. ఈ స్థానంలో చదువుల సుబ్రహ్మణ్యం ప్రత్యక అధికారిగా నియమితులయ్యారు.

## వైఎస్సార్ ఓట్లను గల్లంతు చేస్తున్న దేశం

### -వైఎస్ అర్ సిపి పార్టీ అసెంబ్లీ అబ్సెర్వర్ కన్నబాబు

పెదపూడి : వై యెస్ అర్ సిపి నాయకులు అభిమానుల ఓట్లను దేశం పార్టీ గల్లంతు చేస్తున్నదని కురసాల కన్నబాబు పేర్కొన్నారు రమణయ్య పేట పరిధిలో గల కొత్తూరు ఎస్సీ పేట నందు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా దేశం పార్టి వారు వైఫల్యం చెందారన్నారు అధికారం చేప్పటి 3సంవత్సరాలు అయినా మండల ప్రధాన కేంద్రంలో కొత్తగా ఒక్కరికీ నివాస స్థలాలు ఇవ్వలేదని ఆరోపించారు గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లకు మంజూరు కావాలంటే జన్మభూమి కమిటీ చెబితేనే ఇవ్వడం సరికాదన్నారు కార్యక్రమంలో గీశాల శ్రీను, కురసల సత్యనారాయణ, నులుకుర్తి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి సర్వీసు రూల్స్ సవరించాలి

పిఠాపురం : ఉమ్మడి సర్వీస్ రూల్స్ సవరించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ డిమాండ్ చేసింది. స్థానిక ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్. గవర్నమెంట్ హైస్కూల్‌లో పండిత పరిషత్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దాడి చంద్రశేఖరరావు మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన ఉమ్మడి సర్వీసు రూల్సులో 73, 74 జి.ఓ.లు భాషోపాధ్యాయులకు, విఘాతంగా ఉన్నాయని తెలిపారు. పదోన్నతిని పొందడానికి వీలులేకుండా ఉన్న జి.ఓ.లను వెంటనే సవరించాలని డిమాండ్ చేసారు. ఇప్పుడు ఉన్న భాషాపండిత పోస్టులన్నీ ఉన్నతీకరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. పిఠాపురం డివిజన్ పండిత పరిషత్ కార్యవర్గం ఎన్నికలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ ఎన్నికలలో భాగంగా అధ్యక్షుడిగా ఆర్.నీలకంఠ శర్మ, జనరల్ సెక్రటరీగా ఎన్.రామకృష్ణ, కోశాధికారిగా టి.భాగ్యలక్ష్మి, మహిళా కార్యదర్శి పి.పద్మావతి, సంయుక్త కార్యదర్శిగా మళ్ళ వెంకటరమణ, ఉపాధ్యక్షునిగా టి.రాంబాబు, సుబ్రహ్మణ్యం, సీతారామాచార్యులు, ఎం.నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా బి.ఎన్.సుబ్రహ్మణ్యం, ఎన్. రాజశేషర్, పి.ఎ. శేషాచార్యులు, టి.మోహన్‌బాబు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా కె.పెద్దబ్బాయి వ్యవహరించారు. కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.వి.వి.యస్. నాగేశ్వరరావు, జిల్లా కోశాధికారి డి.దొరబాబు పలువరు పండితులు హాజరయ్యారు.

## టౌన్ నూతన ఆటో ఓనర్స్ & వర్కర్స్ సంక్షేమ సంఘం

పిఠాపురం : పిఠాపురం టౌన్ ఆటో ఓనర్స్ మరియు వర్కర్స్ యూనియన్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం మంగళవారం ఎస్ఆర్ పంక్షన్ హాల్‌లో ఎన్నుకోవడం జరిగిందని నూతన యూనియన్ అధ్యక్షుడు గమ్మిడి నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. నూతన కార్యవర్గం ఉపాధ్యక్షులు వేమగిరి రాంబాబు, దవులూరి లచ్చబాబు, ప్రధాన కార్యదర్శి వేణుం శ్రీను, కార్యదర్శులు పెందుర్తి కృష్ణమోహన్, పెదపాటి సూరిబాబు, కూత నారాయణరెడ్డి, కోశాధికారిగా షేక్ నాయబ్ (భాషా)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం పట్టణంలోని అన్ని ఆటో యూనియన్లు పాల్గొన్నారు.



మంగళవారం 25వ వార్డులో 45 మంది నాయీ బ్రాహ్మణులకు 50 శాతం సబ్సీడీ రుణాలను అందించిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వీరేశ్వరపు త్రినాధరావు, ఉపాధ్యక్షుడు పొన్నాడ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి తుంపాన చిన్న, కార్యదర్శి లీలా శివప్రసాద్, నరవ పైడిరాజు, కోశాధికారి శివ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### మొదటి పేజీ తరువాయి

## బాబ్రీ మసీదు - రామజన్మభూమి సుప్రీం తీర్పు

కోర్టు దృష్టికి తెచ్చారు. ఎన్నికల ఫలితాలంపై ప్రభావం చూపే అవకాశాలున్నందున 2019 జూలై 15 ఎన్నికల తర్వాతే అయోధ్య-బాబ్రీ వివాదంపై విచారణ చేపట్టాలని కోర్టును కోరారు. ఐదుగురు, లేదా ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన విస్తృత ధర్మాసనం విచారణ జరపాలని కోరారు. తనకు, ఇతర పిటిషనర్లకు సంబంధింత డాక్యుమెంట్లు పంపిణీ చేయలేదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఇంత తక్కువ సమయంలో 19,000 పేజీలకు పైగా డాక్యుమెంట్లను ఏఎస్‌జీ మెహతా ఫైల్ చేశారో తనకు అర్థం కావడం లేదన్నారు. సుబ్రమణ్యస్వామికి ఈ కేసులో ఏమాత్రం ప్రమేయం లేనందున ఆయన పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోరాదని కోర్టును ఆయన కోరారు. కాగా, వివాదాస్పద స్థలంలో రామాలయం నిర్మాణానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని షియా వక్ఫ్ బోర్డ్ తరపు న్యాయవాది ఎం.థింగ్రా కోర్టుకు విన్నవించారు. ఈ వివాదంపై విచారణకు దేశంలో అనువైన వాతావరణం నెలకొనలేదని సున్నీ వక్ఫ్ బోర్డు సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చింది.

## విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుపై అన్ని పార్టీలూ మద్దతివ్వాలి

సమావేశాల్లో బిల్లు చర్చకు వస్తుందని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. అన్ని పార్టీలు రైల్వేజోన్‌కు మద్దతు ఇవ్వాలని రామ్మోహన్ నాయుడు కోరారు.

విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుపై కదలిక వచ్చింది. ప్రైవేట్ బిల్లు పెట్టేందుకు లోక్‌సభ సెక్రటేరియెట్ అంగీకరించింది. ప్రైవేట్ బిల్లుకు ఎంపీ రామ్మోహన్‌నాయుడు అనుమతి కోరారు. అంగీకారం తెలుపుతూ రామ్మోహన్‌నాయుడుకు లోక్‌సభ సెక్రటేరియెట్ లేఖ రాసింది. ప్రైవేట్ బిల్లు ఆమోదం పొందితే మూడు నెలల్లో రైల్వేజోన్ ఏర్పాటు అయ్యే అవకాశాలున్నాయి. విజయవాడ, గుంటూరు, గుంతకల్లు, వాల్తేరు డివిజన్ కలిపి.. రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని రామ్మోహన్‌నాయుడు కోరారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రజలు, ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రతిపాదనను కేంద్రం ఆమోదించపోవడం ప్రజలు ఆందోళనలు చేశారు. చాలా రోజుల తర్వాత విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుపై కేంద్రంలో కదలిక రావటం ఏపీ ప్రజల్లో ఆశాభావం రేకెత్తిస్తోంది.

## పెట్టుబడులతో రండి

ప్యాకేజీని ఇస్తున్నట్లు చెబుతూ... రాష్ట్రంలో కొలువుదీరుతున్న పరిశ్రమల గురించి చంద్రబాబు పారిశ్రామిక వేత్తలకు వివరించారు.

ఏపీలో 14 ఓడరేవులను అభివృద్ధి చేస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఏపీ రెండంకెల వృద్ధి రేటును నమోదు చేసిందని, వ్యవసాయ రంగంలో 25.6 శాతం వృద్ధి సాధించామని, తాము స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 2050 నాటికి అత్యున్నత ప్రమాణాలు గల ప్రపంచ గమ్యస్థానంగా ఏపీని అభివృద్ధి చేయాలని ముందుచూపుతో కృషి చేస్తున్నామని అన్నారు. 80 శాతం ప్రజా సంతృప్తే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ఏపీకి ఇసుజు, కియా, హీరో, భారత్ బెంజ్ పరిశ్రమలు వచ్చాయని చంద్రబాబు తెలిపారు. వ్యవసాయాధారిత, ఆహారశుద్ధి పరిశ్రమలు వస్తున్నాయని, గుడ్లు, పండ్లు, ఉద్యాన ఉత్పత్తులలో అగ్రగామిగా ఉన్నామని, వస్త్ర పరిశ్రమ, మొబైల్ పరిశ్రమలు కూడా పెద్దఎత్తున వచ్చాయని చంద్రబాబు తెలిపారు. ఫాక్స్‌కాన్, ఎంఐ, జియోనీ తదితర సంస్థలు వచ్చాయని, సంక్షోభంలో తమ ప్రయాణాన్ని ఆరంభించామని, ఏపీలో గొప్ప వనరులు ఉన్నాయని, అనేక అంశాలలో సానుకూలతలు కొరియా కష్టాలను ఎదుర్కొందని, అనూహ్యంగా అభివృద్ధి సాధించిందని, నవ్యాంధ్ర నిర్మాణంలో మీరు కూడా భాగస్వాములు కావాలని పారిశ్రామిక వేత్తలకు చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

## హిడెన్ ఛార్జీల పేరిట ఎస్‌బీఐ భారీ మోసం

అఫ్ ఇండియాలో కూడా ఫిర్యాదు చేశాడు. అయినప్పటికీ ఉపయోగం లేకపోవడంతో క్రిష్ణ మోహన్ కోర్టును ఆశ్రయించాడు. హిడెన్ చార్జీల రూపంలో అర్థం పర్థం లేని చార్జీలను కస్టమర్ల అకౌంట్ల నుండి కట్ చేస్తున్నారని, ఇది తన ఒక్కడి సమస్య కాదని ప్రతీ వినియోగదారుడికి ఇటువంటి అనుభవాలే ఎదురవుతున్నాయని తన ఆవేదనను వెల్లబుచ్చాడు. కోర్టు వెంటనే ఎస్‌బీఐ బ్యాంక్ ఏ.ఎస్.రావు నగర్ బ్రాంచ్ అధికారులపై కేసు నమోదు చేసి విచారణ జరపాలని కుషాయిగూడ పోలీసులను ఆదేశించింది.

## కుక్కలు చింపిన విస్తరిలా పోలవరం

రఘువీరా రెడ్డి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. పోలవరం పునరావాసంపై కేంద్రానికి బాధ్యత లేనట్లుగా చెబుతున్నారని మండిపడ్డారు. పోలవరంపై టీడీపీ, బీజేపీ డ్రామాలాడుతున్నాయని వ్యాఖ్యానించారు. పంపకాలలో తేడాలు రావడం వల్లే ఈ సమస్య వచ్చిందన్నారు. పోలవరం ప్రాజెక్టు కుక్కలు చింపిన విస్తరిగా మారిందని విమర్శించారు. గడ్కరీ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని, పార్లమెంటులో ఈ అంశాలను లేవనెత్తుతామని తెలిపారు.

## రాష్ట్రపతి పర్యటనకు వర్సిటీ సిద్ధం

ఆచార్య పి.ఎస్ అవధాని తదితరులు పాల్గొన్నారు. మంత్రి గంటా శ్రీనివాసరావు ఏయూ కన్వెన్షన్ కేంద్రాన్ని మంగళవారం సాయంత్రం సందర్శించారు. ఈ నెల 9వ జరిగే పూర్వవిద్యార్థుల సమావేశానికి కన్వెన్షన్ కేంద్రం సిద్ధం చేయాలని సూచించారు. సౌండ్ సిస్టం, కుర్చీలు, ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న పలు విగ్రహాలు వంటివి పరిశీలించారు. ప్రాంగణం వెలపల ఏర్పాటు చేస్తున్న పచ్చికను పరిశీలించారు. 8వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని, చీఫ్ ఇంజనీర్ ఎం.జి మాధవ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో న్యాయంలేదు, ధర్మం లేదు

నాయకుడు కావాలో మన మనస్సాక్షిని అడగాలి?. మనకు మోసం చేసేవాడు నాయకుడిగా కావాలా, అబద్ధాలు చెప్పేవారు కావాలా అనేది మనకు మనమే గుండెల మీద చేయి వేసుకుని ప్రశ్నించుకోవాలి అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. 27వ రోజు ప్రజాసంకల్పయాత్రలో భాగంగా ఆయన పెద్ద వడుగూరు బహిరంగ సభలో మాట్లాడుతూ... గ్రామ గ్రామంలోనూ అవినీతే. జన్మభూమి కమిటీల పేరుతో మాఫియాను తయారు చేశారు. రాష్ట్రంలో న్యాయంలేదు, ధర్మం లేదు, చివరకి గుడి భూములను కూడా చంద్రబాబు వదల్లేదు. కరెంట్ బిల్లులు షాక్ కొడుతున్నాయి.

ఇవాళ రేషన్ దుకాణాల్లో బియ్యం తప్పితే, ఏమీ ఇవ్వడం లేదు. రేషన్ షాపుల స్థానంలో చంద్రబాబు మాల్స్ పెడతారట. గతంలో రేషన్ షాపుల్లో 20 శాతం కాదు... 60 శాతం సరుకులు దొరికేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. జాబు రావాలంటే బాబు రావాలన్నారు. రాష్ట్రంలో కోటి 70 లక్షల ఇళ్లు ఉన్నాయి. ప్రతి ఇంటికి చంద్రబాబు 90 వేలు బాకీ ఉన్నారు. నాలుగేళ్ల తర్వాత బ్యాంకుల్లో పెట్టిన బంగారం వచ్చిందా?. రైతుల రుణాలు మాఫీ అయ్యాయా? అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ఇన్ని అబద్ధాలు, మోసాలు చూశాం. మళ్లీ ఇలాంటి నాయకుడు మనకు కావాలా?. చంద్రబాబు తన అవసరం కోసం ఇంటికో కేజీ బంగారం, విమానం కూడా కొనిస్తానని చెబుతాడు. ఈ రాజకీయ వ్యవస్థ మారాలి. బాగుపడాలంటే మనం అందరం కూడా కలిసికట్టుగా పోరాడాలి. అలా చేయాలంటే అందరూ సహకరించాలి. అని జగన్ కోరారు.

## సిపిఐ ( యమ్.ఎల్ ) లిబరేషన్ లోకల్ కాన్ఫరెన్స్ మహసభ

అన్నవరం : తూ.గో.జిల్లా శంఖవరం మండలం అన్నవరంలో సిపిఐ ( యమ్.ఎల్ ) లిబరేషన్ లోకల్ కాన్ఫరెన్స్ మహాసభ మంగళవారం జరిగింది. ఈ మహసభకు ముఖ్య అతిధిగా ఏసుపాటి.అర్జునరావు,కేసిరెడ్డి.గణేష్, ఆర్.సింహచలం,కాకర.రత్నకుమారి హాజరైనారు. అయితే ఈ కార్యక్రమానికి తాడి.యేసు అధ్యక్షతన వహించారు. ఈ సమావేశంలో లోకల్ కమిటీగా 11మంది సభ్యులు ఎన్నిక కాగా కార్యదర్శిగా తాడి.యేసు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి అర్జునరావు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హమీలను తుంగలోకి తొక్కి కాల యాపన చేస్తున్నారని,దేశాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ప్రదాని మోడి చిలుక పలుకులు వల్లిస్తున్నారని అలాగే దేశాన్ని స్వదేశీ, విదేశీ పెట్టుబడులకు అప్పగించారు. నల్ల ధనాన్ని వెలికి తీస్తానని,ప్రతీ పేదవాడి బ్యాంకు ఖాతాలో 5 లక్షల రుపాయలు జమచేస్తానని నమ్మించి ప్రజలను మోసం చేసారని కొనియాడారు.

## పండూరు చెరువుకు గోదావరి జలాలు : ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ మూర్తి

పెదపూడి:ఎన్నో ఏళ్ళు తరబడి కాకినాడ రూరల్ ప్రజలు ఎదురు చూస్తున్న మంచినీటి కల ఈ నెలకరుకల్లా నెరవేరుస్తామని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ మూర్తి స్పష్టం చేశారు రాష్ట్ర గ్రామీణ మంత్రి నారా లోకేష్ తో ఈ పంపింగ్ స్కీశీ ను ప్రారంభించేటందుకు సన్నాహాలు చేస్తమన్నారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గతంలో పండూరు రెండు మూడు గ్రామలకే నీరు అందేదని అధీ చెరువులో ఉన్న నీటిని శుద్ధి చేసి ఇవ్వడంతో చాలా వరకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతూ ఉండేవన్నారు ధీంతో ఇప్పుడు గోదావరి నీటిని పండూరు చెరువులోకి మళ్లించి రూరల్ ప్రాంతంలో ఉన్న అన్ని గ్రామాలకు మంచి నీటిని అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు కార్యక్రమంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వైజాగ్ కన్వెన్షన్‌లో కేక్ మిక్సింగ్ ఉత్సవం





విశాఖపట్నం: క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం కొరకు వైజాగ్ కన్వెన్షన్ నందు మంగళవారం కేక్ మిక్సింగ్ ఉత్సవం నిర్వహించారు. మరో సంవత్సరం చివరికి మనం వచ్చేస్తున్నాము, అంటే వేడుకలకు సిద్ధం కావలసిన సమయం వచ్చేసింది అన్నమాట. ఇది బేకరీల నుండి వచ్చే రుచికరమైన కేకుల నుండి వచ్చే సువాసనలను సూచిస్తుంది. వివిధ కేకులు లేకుండా ఏ వేడుకలు పూర్తవుతాయి.

అందుకే మేము వైజాగ్ కన్వెన్షన్ విశాఖ వద్ద విశ్వవ్యాప్త సంప్రదాయంను స్వాగతిస్తూ పండుగ సీజన్ కొరకు అద్భుతమైన కేకు మిక్సింగ్ ఉత్సవాన్ని వినోదభరితంగా నిర్వహించామని జనరల్ మేనేజర్ వి.గౌరీ శంకరరావు తెలిపారు. ఈ వేడుక కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావుతో పాటు ఇతర ప్రత్యేక అతిధులు వైజాగ్ కన్వెన్షన్ జనరల్ మేనేజర్ గౌరీ శంకరరావు, ఇతర బృందం సభ్యులు పాల్గొన్నారు. ఈ కేకు మిక్సింగ్ నందు 200కి.గ్రా॥ పండ్లు, సుగంధద్రవ్యాలు, రమ్ మరియు ఇతర పదార్థాల మిశ్రమం చేశారు. అత్యంత ప్రజాదరణ పొందిన క్రిస్మస్ పుడ్డింగ్, గొప్ప ఫ్రూట్స్ కేకును మన స్నేహితులు, శ్రేయోభిలాషులతో పంచుకోవటానికి ముందు రుచికరమైన కేకుగా పరిపక్వత చెందాలంటే సుమారు ఒక నెల ముందే బేక్ చేయాలి. ఈ కేకు మిక్సింగ్ ఉత్సవం అనంతరం అల్పాహారం విందును నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

### తెన్నేటి విశ్వనాథం సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులుగా నంబాళ్ళ ఈశ్వరరావు



మాధవధార : తెన్నేటి విశ్వనాథం సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులుగా నంబాళ్ళ ఈశ్వరరావు ఎన్నికయ్యారు. కార్యదర్శిగా సీపాన రాము, కార్యవర్గ సభ్యులుగా ఎస్.విజయ కుమార్, ఎ.కుమార్, పి.మణిదీప్, బి.మాధవ, జి.రమేష్, పి.సంతోష్, సిహెచ్. శివాజీ, పి.సతీష్, ఎ.సంతోష్, ఎస్.లక్ష్మణరావు, టి.రామకృష్ణ, టి.శ్రీనువాసరావు, బి.ఈశ్వరరావు, ఎన్.సంతోష్, పి.రాము ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నంబాళ్ళ ఈశ్వరరావు మాట్లా డుతూ తెన్నేటినగర్ పార్కు అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పార్కు అభివృద్ధిలో భాగంగా పార్కులో విద్యుత్ దీపాలను ఎర్పాటు చెయ్యాలని జివిఎంసి కమిషినర్ హరి నారాయణకు వినతి పత్రం అందించిన్నట్లు తెలిపారు. అదేవిదంగా త్వరలో పార్కులో గ్రంధాలయం ఎర్పాటు చేయ్యనున్నట్లు తెలిపారు. విశాఖ ఉత్తర నియోజక వర్గం ఎమ్మేల్యే పి.విష్ణుకుమార్‌రాజు ప్రారంభించన్నుట్లు తెలిపారు. అంచెలంచలుగా పార్కును అభివృద్ధి చెయ్యనున్నట్లు తెలిపారు. తెన్నేటినగర్ గ్రామ ప్రజల సహయ సహకారాలతో ఈ కార్యక్రమాల్ని చేయనున్నట్లు తెలిపారు.



**37 వవార్డు పరిధిలో గల జైభారత్ నగర్ గ్రామంలో గల ప్రజలకు ముఖ్య సమస్యగా ఉన్న రోడ్లు, మెట్లు నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. 37వవార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావు ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధి గా, విశాఖ నార్త్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సురేష్ సోమయాజులు విచ్చేశారు. గ్రామ ప్రజలు తమకు ఉన్న ముఖ్య సమస్యను పరిష్కరించటానికి కృషి చేసిన వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావుకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావు రోడ్లు మరియు మెట్లు నిర్మాణపనులు మంజూరు చేయించినందుకు గాను మన నియోజకవర్గ ఎమ్యెల్యే పెనుమత్స విష్ణుకుమార్ రాజుకు, శంకుస్థాపనకు విచ్చేసిన విశాఖ నార్త్ నియోజకవర్గ ఇంచార్జి సురేష్ సోమయాజులుకు ధన్యవాదాలు తెలియజేశారు.**

### నృసింహ దీక్షాధారణకు గిరిజన ప్రాంతాలకు
# సింహగిరీశుని ప్రచార రథం



సింహాచలం : సింహాద్రినాధుని నృసింహ దీక్షలు (చందనదీక్షలు) గిరిజన ప్రాంతాల భక్తుల మాలాధారణకు సౌకర్యా ర్థం మంగళ వారం స్వామివారి ప్రచార రథం బయలు దేరింది. ముందుగా స్వామివారి ప్రచారథంలో వేంచేసి ఉన్న వరహా లక్ష్మీ నృసింహ స్వామి, అమ్మవార్లకు అర్చక స్వాములు ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సహయ కార్యనిర్వాణాధికారి ఎంవికె ఆచా ర్యులు, సూపరిండెంట్ ఆనందకుమార్ కు రథంపై జెండా ఊపి ప్రారంభించారు. స్వామి వారి ప్రచార రథం సబ్బవరం, వడ్డాది మాడు గుల, చోడవరం మీదుగా పాడేరు, ముం చింగ్ పుట్టు చేరు కుంటుంది. అక్కడినుండి గిరిజన వాడ వాడల్లో ఉన్న భక్తులకే చేత నృసింహ మాలధారణ చేయించటం జరుగు తుందని దేవస్థాన కార్య నిర్వాహణాధికారి కోసూరి అచ్చుత రామచంద్రమోహన్ తెలిపారు.

### ఉపాధ్యాయుల ఆర్థిక సాయంతో
## ఆకర్షణీయంగా జెడ్పీహైస్కూల్

యలమంచిలి రూరల్ : పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డు స్కూల్‌ను ఇక్కడి ఉపాధ్యాయులు కలిసి ఆర్థిక సహాయంతో స్కూల్ వాతావరణాన్ని శోభాయమానంగా ఉండేలా తీర్చిదిద్దారు. ఒకప్పుడు స్కూల్ ఆవరణంతా పిచ్చిమొక్కలతో దర్శనమిచ్చేది. కాలు కూడా పెట్టలేనంతగా స్కూల్ వాతావరణం ఉండేది. ఈ వాతావరణం నుంచి స్కూల్ తీర్చిదిద్దాలనే తలంపుతో ఉపాధ్యాయులంతా ముందుకు వచ్చి ఒకటై స్కూల్ తరగతి గదులన్నింటికీ ఆకట్టుకునేలా స్వచ్ఛభారత్ నినాదాలు తీర్చిదిద్దారు. ప్రస్తుతం దారినపోయే వారందరినీ స్వచ్ఛ స్ఫూర్తి నింపేలా ఆకర్షిస్తోంది.

### శైలజ గడ్డితో
## పశువులకు పాల ఉత్పత్తిని పెంచుతుంది
**ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి**



**శైలజ గడ్డిని పరిశీలించిన ఎమ్మెల్యే బండారు**

సబ్బవరం: ప్రభుత్వం వెటర్నరీ ద్వారా అందజేస్తున్న శైలజ(పాతర గడ్డి) గడ్డితో పశువుల పాల ఉత్పత్తిని పెంచుతుందని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు.

మండలంలోని తవ్వవానిపాలెం గ్రామం సబ్బవరం మండలానికి వచ్చిన శైలజ గడ్డిని పరిశీలించి ఆయన మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గానికి 200 మెట్రిక్ టన్నుల శైలజ గడ్డిని ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు. 1 కిలో రూ.7లు కాగా ప్రభుత్వం రూ.5లు భరించి రూ.2లకే గడ్డి అందజేస్తుందని అన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపడుతుందని అన్నారు. శైలజ గడ్డితో పశువులకు కావలసిన అన్ని రకాల పోషకాలు ఉంటాయని, రైతులు ఆయా పశు వైద్యశాలల పరిధిలో వున్న డాక్టర్లను సంప్రదించాలని తెలిపారు.

పాడిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం సహాయ సంచాలకులు ఎస్.శ్రీనువాసరావు, గుల్లేపల్లి పశువైద్యాధికారి సుజాత, సర్పంచ్ బోకం అప్పల నాయుడు, గండి దేముడు, ఎం.మహలక్ష్మి నాయుడు, శరగడం శంకరరావు, గండి నారాయణబాబు, బోకం అర్జున, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ముక్కోటినాడు పెద్దశేష వాహనముపై
## సింహాద్రినాధుని ఉత్తరద్వార దర్శనం




సింహాచలం : సింహాద్రినాధుని ఉత్తద్వార దర్శనం రోజు అంటే ముక్కోటి ఏకాదశి రోజున పెరుమాళ్ కొత్తగా తయారౌతున్న పెదశేష వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే పుష్య శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం వద్ద భక్తులు తెల్లవారుజామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారు.

మంగళవారం సింహాద్రినాధుడు (మహావిష్ణువు) పెద్దశేష వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందంటారు.

ఓ దాత ఆర్థిక సహకారంతో మొదటి రకం టేకువాహనంపై ఇత్తడి తాపడంతో సుమారు 3 లక్షల రూపా యలతో తయారు అవు తున్నట్లు కార్యనిర్వాహణాధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ తెలిపారు. పెద్దశేష వాహ నంకు సంబందించిన పనులు విజయవాడలో డిప్యూటీ స్థపతి శిల్పిరాజు, అసిస్టెంట్ స్థపతి అమ్మన్నరాజా, సీతారాముడు అనే అర్చక స్వాములు పర్యవేక్షణలో యుద్ధప్రాతిపదికన జరుగుతున్నట్లు వారు తెలిపారు.

## ఉద్యోగి వైద్యానికి రూ.1 లక్ష విరాళం



విశాఖపట్నం : జివియంసి జోన్ 4 లో పనిచేస్తున్న జూనియర్ సహాయకులు వి.కోటేశ్వరరావు నగరంలో ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యానికి అవసరమైన నిధులను జివియంసి మినిస్టీరియల్, ట్యాక్సు కలెక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు రూ. 1,00,000/- సమకూర్చారు. మంగళవారంజివియంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ హరి నారాయణన్‌ను కలసి సమకూర్చిన నిధులను ఆయన చేతుల మీదుగా కోటేశ్వర రావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆసుపత్రి యాజమాన్యం కోటేశ్వరరావు చికిత్స నిమిత్తం అధికంగా ఫీజు వసూలు చేస్తున్నట్లు కోటేశ్వరరావు కుటుంబ సభ్యులు కమిషనర్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి స్పందిం చిన కమిషనర్ ఆసుపత్రి యాజ మాన్యంతో సంప్రదింపులు జరపాలని జోన్-3 జోనల్ కమిషనర్, ప్రధానవైద్యాధికారి ని ఆదేశించారు. ఈ సందర్భంగా మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జి.ఓ 40 సవరణలు నిమిత్తం, సీని యర్ అసిస్టెంట్ ఉద్యోగఉన్నతి కల్పిం చాలని కమిషనర్‌ను విన్నవించగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

## అర్హులైన ప్రతీ పేదవాడికి ఇల్లు
**ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ**



**సమావేశంలో ఎమ్మెల్యే పీలా**

అనకాపల్లి : అర్హులైన ప్రతీ పేదవాడికి ఇల్లు నిర్మించి ఇవ్వడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మండలంలో సత్యనారాయణ పురం గ్రామంలో గల మెగా లే అవుట్‌లో ఇళు నిర్మిస్తున్న ప్రదేశంలో లబ్దిదారులతో కలిసి ఏర్పాటైన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఇళ్లు నిర్మించడమై కాకుండా మౌళిక సదుపాయాలన్నింటినీ పూర్తి చేసి లబ్దిదారులకు ఇళ్ల తాళాలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రధాన రహదారి నిర్మాణానికి, విద్యుత్ దీపా లకు 4 కోట్ల 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కోలనీకి చంద్రన్న కోలనీగా నామకరణం చేస్తామన్నారు. మొదట విడతగా విశాఖజిల్లాకు అర్బన్ హౌసింగ్ స్కీంలో 4500 కూడా కల్పించడం జరిగుతుంధని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎంవి సూర్యకళ, మోస్మా పిడీ శ్రీనివాస్, హౌసింగ్ ఎస్‌సి సత్యనారాయణ, డిఈ ప్రసాదరావు, తహశీల్దార్ వి. సత్యనారాయణ ఎంపిడివో పి.వి. రమణ, జోనల్ కమీషనర్ షేక్ సుభానీ, ఏసిబీ అమ్మాజిరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధ నాగజగదీశ్వరరావు, ఎంపిపీలు పంచదార్ల లక్ష్మి, కొణతాల వెంకటసావిత్రి, కొణతాల శ్రీనివాసరావు, కొణతాల వెంకటరావు, కొణతాల రత్నకుమారి, మళ్ల శ్రీనివాసరావు, పచ్చికూర రాము, నడిపల్లి గణేష్, మళ్ల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆళ్ల జన్మదిన వేడుకలు



**వాకర్స్ క్లబ్ సభ్యులతో ఆళ్ల**



**కుటుంబసభ్యులతో ఆళ్ల నాగేశ్వరరావు**

అనకాపల్లి : పట్టణ వైఎస్‌ఆర్ సిపి అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా పలు చోట్ల ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 28 వ వార్డులో వైసిపి కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్‌చేసి అందరికీ మిటాయిలు పంపిణీ చేశారు. అలాగే ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ వాకర్స్ క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో ఆళ్ల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర మాస్టారు, శంకర్‌బాబు, కర్రి శివ, త్రిమూర్తులు, సంజయ్, గరికిన రామకృష్ణ పాల్గొన్నారు.




**ఎఐసిసి అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసిన తర్వాత మన్మోహన్‌సింగ్, కర్ణాటక సిఎం సిద్ధారామయ్య, సుశీల్‌కుమార్ షిండే, ఆనంద్‌శర్మ మరియు టి.సుబ్బరామిరెడ్డితో రాహుల్‌గాంధీ**

### వాయుగుండం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

రోలుగుంట: వాయుగుండం హెచ్చరికల నేపథ్యంలో మండలంలో ఈ నెల 7, 8 తేదీల్లో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి పి.విజేత అన్నారు. ఈ మేరకు ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వరి కోతలు అయిన వెంటనే రైతులు కుప్పలు వేసుకోవాలని సూచించారు. అవసరమైతే వరి నూర్పులు కూడా చేసుకోవాలన్నారు. లేదంటే కోతలు అయిన తర్వాత ఉండిపోతే తడిసిపోతే నష్టం జరిగే అవకాశముందన్నారు.

# విజయభాను సంపాదకీయం

## రేవులతో వాణిజ్యాభివృద్ధి

ఒమన్ జలసంధిలోని ఇరాన్ చాబహార్ రేవు అభివృద్ధి మొదటి దశకు ప్రారంభోత్సవం అంతర్జాతీయంగా అత్యంత కీలకమైన ఘట్టం. చైనా పాకిస్థాన్ ఎకనమిక్ కారిడార్ (సీపీఈసీ) ప్రతిపాదన, భారత్- ఆఫ్ఘనిస్థాన్ వాణిజ్యానికి పాకిస్థాన్ భూభాగం మీది నుంచి సాగించడానికి వ్యతిరేక పరిస్థితులు ఉండటం మూలంగా ఇరాన్‌లోని చాబహార్ రేవును వృద్ధి చేయడానికి భారత్ ప్రాధాన్యమిచ్చింది. ఇటీవల షాంఘై సహకార సంస్థ ఆఫ్ఘనిస్థాన్ భవిష్యత్తుపై నిర్వహించిన సదస్సుకు హాజరైన విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ తిరుగు ప్రయాణంలో ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో దిగి, కొద్ది సేపు చర్చలు జరుపడం చాబహార్ రేవు ప్రారంభ నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకున్నది. చాబహార్ రేవును అభివృద్ధి చేయడం ద్వారా భారత్ పాకిస్థాన్‌తో నిమిత్తం లేకుండా మధ్య ఆసియా, యూరప్ దేశాలతో వాణిజ్య సంబంధాలు నెలకొల్పుకోవచ్చు. దీనికితోడు ఇరాన్‌తో మైత్రి కూడా మరింత బలోపేతం కావడానికి ఈ రేవు అభివృద్ధి తోడ్పడుతుంది. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో పాకిస్థాన్ అంతర్జాతీయ వేదికలపై భారత్ వ్యతిరేక వైఖరిని ప్రదర్శించినప్పుడల్లా ఇరాన్ మన దేశానికి అండగా నిలిచింది. చారిత్రకంగా ఇరాన్, భారత్ దేశాల మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అందువల్లనే చాబహార్ రేవును నిర్మించడంతోపాటు, ఆ చుట్టు పక్కల భారీ ఎత్తున పరిశ్రమలు నెలకొల్పడానికి భారత్ ఆసక్తిగా ఉన్నది. అమెరికాకు చెందిన రారీ డేనియల్స్ అనే రాజకీయ విశ్లేషకురాలు చెప్పినట్టు- చైనా, దక్షిణాసియా ప్రాంతంలో నెలకొన్న పరస్పర దిగ్బంధ వ్యూహాలకు, వాటిని ఛేదించడానికి సాగుతున్న ప్రయత్నాలకు గ్వదర్, చాబహార్ రేవులు సూచికలుగా మారాయి. భారత్‌ను ఆసరాగా చేసుకొని అమెరికా తన చుట్టూ వలయాన్ని నిర్మిస్తున్నదనే భయం చైనాకు ఉన్నది. పాకిస్థాన్‌ను పావుగా మార్చుకుని తమను దిగ్బంధం చేస్తున్నదనే ఆందోళన భారత్‌కు ఉన్నది. భారత్ తనను కట్టడి చేస్తున్నదనే అనుమానం పాకిస్థాన్‌ను పీడిస్తున్నది. చైనా- పాకిస్థాన్ ఎకనమిక్ కారిడార్ ప్రతిపాదన, పాకిస్థాన్‌లోని గ్వదర్ రేవును చైనా వృద్ధి చేయడం మొదలైన పరిణామాలకు భారత్ అప్రమత్తమైంది. దీంతో అమెరికా ఒత్తిడి ఉన్నప్పటికీ, ఇరాన్‌లోని చాబహార్ రేవును సాధించుకున్నది. చాబహార్ రేవు ద్వారా ఆఫ్ఘనిస్థాన్‌కు ఎగుమతులు సాగించవచ్చు. ఆఫ్ఘనిస్థాన్ మీదుగా మధ్య ఆసియాకు సాగవచ్చు. రష్యా 2000 సంవత్సరంలో అంతర్జాతీయ ఉత్తర దక్షిణ రవాణా మార్గాన్ని ప్రతిపాదించింది. దీని ప్రకారం హిందు మహా సముద్రం, పర్షియన్ జలసంధి నుంచి ఇరాన్ మీదుగా కాస్పియన్ సము ద్రం ద్వారా రష్యా ఆపైన ఉత్తర యూరప్ దేశాలతో వాణిజ్యం సాగించాలన్నది యోచన. ఈ ఉత్తర దక్షిణ రవాణా మార్గానికి చాబహార్ రేవు కీలకమవుతుంది. వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడే చాబహార్ రేవు అభివృద్ధికి అంగీకారం కుదిరింది. కానీ అమెరికా ఆంక్షల మూలంగా ఇంతకాలం ముందడుగు పడలేదు. చాబహార్ రేవును భారత్ వృద్ధి చేయడం ఇరాన్‌కూ ఎంతో ఉపయోగకరమైనది. దీర్ఘకాలం ఆంక్షలను ఎదుర్కొన్న ఇరాన్ 2015లో భద్రతామండలిలోని ఐదు శాశ్వత సభ్య దేశాలతో పాటు జర్మనీతో ఒప్పందానికి వచ్చింది. సంయు క్త సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అనే ఈ ఒప్పందం ప్రకారం - ఇరాన్ అణు కార్యక్రమాలపై పరిమితులు ఉంటాయి. ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షలను సడలిస్తారు. ఈ ఒప్పందం కుదిరిన వెంటనే ఇరాన్ కుదుర్చుకున్న భారీ ఒప్పందాలలో ఈ చాబహార్‌ను అభివృద్ధి చేయడం ప్రధానమైనది. చైనా, పశ్చిమ యూరప్ దేశాలతో పాటు అమెరికా కంపెనీలతో కూడా ఇరాన్ వేగంగా ఒప్పందాలు కుదుర్చుకున్నది. దీంతో ఇరాన్‌పై ఆంక్షలు మళ్ళీ విధించాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రతిపాదనకు యూరప్ దేశాల మద్దతు లభించడం లేదు. అమెరికా కంపెనీలు కూడా ఇరాన్‌తో సంబంధాలను కోరుకుంటున్నాయి. దీంతో సౌదీ అరేబియా, ఇజ్రాయెల్ దేశాలకు మద్దతుగా ఇరాన్‌పై ఆంక్షలు విధించాలన్న ట్రంప్ విధానంతో అమెరికా విదేశాంగ శాఖ కూడా ఏకీభవించడం లేదు. భారత్‌కున్న అనివార్యత నేపథ్యంలో చాబహార్ రేవును ఉపయోగించుకోక తప్పదు. అందువల్ల అమెరికా భారత్‌పై ఒత్తిడి చేయలేకపోతున్నది. ఈ అవకాశాన్ని భారత్ ఉపయోగించుకొని వాణిజ్యావకాశాలను పెంపొందించు కోవాలె. ఇరాన్‌తో అనుబంధం పాకిస్థాన్‌కు వ్యతిరేకమని కూడా భావించకూడదు. చాబహార్ మొదటి దశ ప్రారంభోత్సవం సందర్భంగా ఇరాన్ అధ్యక్షుడు రోహాని కూడా ఇదే మాట అన్నారు. తాము పాకిస్థాన్‌కు చెందిన గ్వదర్ రేవు కూడా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామంటూ సౌహార్ద్రతను వ్యక్తం చేశారు. భారత్ కూడా ఇరాన్‌తో పెనవేసుకుంటున్న స్నేహాన్ని ఏ దేశానికి వ్యతిరేకంగా భావించడం లేదు. తన దీర్ఘకాలిక వాణిజ్య అవసరాలు, భౌగోళిక రాజకీయ వాస్తవికతల ప్రాతిపదికన మౌలిక వసతులు నిర్మించుకుంటున్నది.

# విశాఖప్రజలకు వినోదం, విజ్ఞానాన్నిచ్చే ఫెస్ట్ నిర్వహించడం అభినందనీయం

### వైజాగ్‌ఫెస్ట్‌లో పోర్టు ఛైర్మెన్ కృష్ణబాబు ప్రశంస







విశాఖపట్నం : విశాఖ ప్రజలకు వినోదం, విజ్ఞానాన్నిచ్చే విధంగా వైజాగ్‌ఫెస్ట్ నిర్వహించడం చాలా అభినందనీయమని పోర్టు ఛైర్మెన్ టి.కృష్ణబాబు ప్రశంసించారు. ఆయన వైజాగ్‌ఫెస్ట్‌కు ముఖ్య అతిధిగా పాల్గొని గురజాడ సాహిత్యవేదిక, బుక్‌స్టాల్స్, అబ్దుల్‌కలాం సైన్సు ఎగ్జిబిషన్, షార్ట్‌ఫిల్మ్ థియేటర్ మరియు సాంస్కృతిక కార్యక్రమాల వేదికలను సందర్శించారు. విశాఖనగరంలో ప్రజలందరూ ఒకేచోట కలుసుకునే ఇటువంటి అద్భుతమైన వేదికను ఏర్పాటు చేసిన ఎ అజశర్మ ఫెస్ట్ నిర్వహకులకు అభినందనలు తెలియజేసారు. ఛైర్మెన్ పాటు ఉత్తరాంధ్ర జానపద కళాకారులు వంగపండు ప్రసాదరావు, రంగసాయినాటక సంఘ వ్యవస్థాపకులు బాదంగిరి సాయి, డిప్యుటీ ట్రాన్స్‌పోర్టు కమీషనర్ వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి, స్పందన నిర్వహకులు సి.ఎస్.రావు గారులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలలో ఓల్డ్ ఐటిఐ, పెందుర్తి జూనియర్ కాలేజీ విద్యార్థులతో పాటు విజయనగరం జిల్లా గ్రామీణ ప్రాంతం నుండి శ్రీ జ్యోతి బృందం వారు ప్రాచీన గ్రామీణ కళలను ప్రదర్శించారు. 'కదిలింది మా యువత నిర్మించిన భవిత' అని అల్లూరి స్ఫూర్తితో ప్రజానాట్యమండలి కళాకారులు నృత్యరూపకం ఇచ్చారు.

అబ్దుల్‌కలాం సైన్సు ఎగ్జిషన్‌లో మీట్ ద సైంటిస్ట్ కార్యక్రమం నిర్వహించారు. అవయువదానంపై అవగాహన కల్పించారు. జాగృతి స్కూలు విద్యార్థులు నృత్యం ప్రదర్శించారు. గురజాడ సాహిత్య వేదికలో 'ఉత్తరాంధ్ర సాహిత్య వికాశం అనే అంశంపై ముఖ్యఅతిధిగా ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు, వంగపండు ప్రసాదరావులు ప్రసంగించారు.

షార్ట్‌ఫిల్మ్ థియేటర్‌లో రంగసాయినాటక సంఘ వ్యవస్థాపకులు బాదంగిరి సాయి పాల్గొని షార్ట్‌ఫిల్మ్‌ను ప్రారంభించారు.

## తుపాన్ నేపథ్యంలో వ్యవసాయశాఖ ఏడి

నర్సీపట్నం : రైతు సోదరులంతా 6వ తేదీ నుండి వరి కోతలు ఆపాలని వ్యవసాయశాఖ ఏడి వి.మోహనరావు హెచ్చరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 6వ తేదీ నుంచి తుపాన్ ఉన్నందున, ఇప్పటికే తడిసి ఉంటే వరి కుప్పలు, పనలపైన 5.1 సాల్ట్ సొల్యూషన్ వరి కుప్పలపై స్ప్రే చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అందరూ అమలు చేయాలని కోరారు. ఇప్పటికీ ఉన్న వరి కుప్పలపై తార్పలిన్ కప్పాలని సూచించారు.

విత్తనాలకు లోటులేదు:

ఐదు మండలాల్లో రబీకి సంబంధించి విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. నీటి లభ్యత ద్వారా రబీ ఆశాజనకంగా ఉంటుందని అన్నారు. అపరాలు అన్ని చోట్ల ఉన్నాయన్నారు.

అవసరమైన వారు సంప్రదించాలన్నారు. ఎకరాకి 22-35 బస్తాల వరకూ పంట కోత ప్రయోగాల్లో వస్తున్నాయన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగులకు టెక్ మహేంద్రలో ఉపాధి

### ఎస్సీ కార్పొరేషన్ ఇడి సిహెచ్.మహాలక్ష్మి

నర్సీపట్నం : ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగులకు టెక్ మహేంద్రలో ఉపాధి కల్పిస్తున్నామని ఎస్సీ కార్పొరేషన్ ఇడి సిహెచ్.మహాలక్ష్మి అన్నారు.

ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ టెక్ మహేంద్ర ఫౌండేషన్ ద్వారా ఎస్సీ నిరుద్యోగ యువతీ యువకులకు వెబ్, మొబైల్ యాప్ డెవలప్‌మెంట్, గ్రాఫిక్ డిజైనింగ్, 2డి యానిమేషన్ కోర్సులలో 6 నెలల శిక్షణ ఇస్తున్నామన్నారు. 6 నెలల శిక్షణ పూర్తి చేసిన వారికి రూ.8 వేల నుండి రూ.10వేల వరకు వేతనంతో పాటు 100శాతం ప్లేస్‌మెంట్ టెక్ మహేంద్ర ఫౌండేషన్‌లో కల్పిస్తారన్నారు. గ్రాడ్యూయేట్‌తో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం, బిసిఎ, ఎంసిఎ, బిటెక్, ఐసిటి, కంప్యూటర్ ఎస్సీ/ఐటిలు అర్హులన్నారు. 21 నుండి 27 వయస్సు గల వారు ఉండాలన్నారు.

కుల, ఆదాయ ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యార్హత తెలుపు ఒరిజినల్ ధృవపత్రాలతో ఈ నెల 9లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఈ నెల 11 నుండి 15 వరకు కౌన్సిలింగ్ జరుగుతుందన్నారు. మరెన్ని వివరాలకు 08912549860 నెంబరుకు సంప్రదించాలన్నారు.

# సమయం (కవి సమయం)

## వ్యాసుడు వర్ణించిన వేద క్రమము

బ్రహ్మ ఒకనాదం పుట్టింది మొట్టమొదటిగా. నాదాన్ని ఉపాసించడం వల్ల యోగుల పాపాలు తొలుగుతాయి. ముక్తి పొందుతారు. ఆ నాదంతో ఓంకారం పుట్టింది. ఆ ఓంకార నాదమే సర్వమంత్రాలకు, ఉపనిషత్తులకు మూలభూతం. ఓంకారానికి మూడు గుణాలుంటాయి. అదే అకార, ఉకార, మకారాలు. మూడు వర్ణాల రూపం అదే. బ్రహ్మ ఆ ప్రణవం నుండి స్వరం, అంతస్థం, ఉష్మం అనే మూడు లక్షణాలతో అక్షర సమామ్నాయాన్ని కల్పించాడు. వాటి సహాయంతో బ్రహ్మ తన నాలుగు ముఖముల నుండి నాలుగు వేదాలు సృష్టించాడు.

తరువాత బ్రహ్మ ఉపదేశించిన రీతిగా బ్రహ్మవాదులు (బ్రహ్మపుత్రులు) వేదాలను నేర్చుకుని అదే క్రమంలో వారు కూడ తమ శిష్యగణానికి బోధించారు. యీ విధంగా ప్రతి యుగంలను వేదాలు సమగ్రంగా మహర్షులచే అభ్యసించబడ్డాయి. వేదాల చదవలేనివారికి సహాయంగా ద్వాపర యుగంలో మొదట్లో సత్యవతికి పరాశరమహర్షికి భగవంతుడు కొడుకై పుట్టాడు.

...సశేషం...

...కవితా రచన
స్వామి అప్పాజి భగవాన్
సెల్ నెం: 98486 44336

# పంచాంగం

| మాసం : మార్గశిర; తిథి : తదియ మ.3.11; పునర్వసు తె.3.36; సా.వ.4.31ల 6.00. | బుధవారం 06-12-2017 |
|---|---|

**మేషం** : ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం.

**వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు.ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

**మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం.

**కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘ కాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కాంమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది.

**సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపా రాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది.

**కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవ దర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజ యాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బం దులు తలెత్తుతాయి.

**తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిల దొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

**వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి.

**ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యో గస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు.

**మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయా ణం చేస్తారు. పత్రికా సంస్థల లోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంప తుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.

**మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అను కూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

# పరమ పవిత్రం... కేదారం

## సంకీర్తన



ద్వాపరయుగంలో కురుక్షేత్ర యుద్ధం అనంతరం పాండవులు విజేతలుగా నిలుస్తారు. అయితే యుద్ధంలో తమ సొంత దాయాదులను చంప వలసివచ్చినందుకు ఎంతగానో వేదనకు గురవుతారు. తమ పాపాల నుంచి విముక్తి పొందేందుకు మహేశ్వరుని దర్శనం కోసం హిమాలయాలకు చేరుకుంటారు. ఈశ్వరుడు వృషభరూపంలో కేదారం వద్ద వుండటాన్ని పాండవులు గమనిస్తారు. వారు వచ్చేలోగా శివుడు భూమిలోకి వెళ్లిపోతాడు. పాండవులకు మోపురం మాత్రమే దర్శనమిస్తుంది. ఆ దర్శనంతో పాండవులకు పాప విముక్తి కలుగుతుంది. భూమిలోకి వెళ్లిన పరమేశ్వరుని ముఖ భాగం నేపాల్‌లోని పశుపతినాథ ఆలయంలో వున్నట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. మధ్యమహేశ్వర్, తుంగ్‌నాథ్, రుద్రనాథ్, కల్పేశ్వర్, కేదార్‌నాథ్... ఈ ఐదింటిని పంచ కేదార్‌నాథ్ క్షేత్రాలుగా పేర్కొంటారు.

పరమేశ్వరుని సన్నిధానాల్లో పరమ పవిత్రమైనది కేదార్‌నాథ్ మహాక్షేత్రం. హిమగిరుల్లో నెలకొన్న ఈ క్షేత్రం ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటిగా యుగయుగాలుగా వేలాదిమంది భక్తుల పూజలు అందుకుంటోంది. రుద్రహిమాలయ పర్వత ప్రాంతాల్లోని ఈ క్షేత్రాన్ని దర్శించాలంటే భక్తులు చాలా శ్రమించాల్సి వుంటుంది. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రుద్రప్రయాగ్ జిల్లాలోని పర్వతాల్లో పరమశివుడు కేదారేశ్వరుడిగా భక్తులకు దర్శన మిస్తారు. శీతాకాలంలో ఆలయాన్ని పూర్తిగా మూసివేస్తారు. వేసవి కాలం ప్రారంభంలోనే ఆలయాన్ని తెరవడం సంప్రదాయంగా వస్తోంది. మందాకిని నది జన్మస్థానం కూడా కేదార్‌నాథ్ సమీప పర్వతాల్లోనే వుంది.

**స్వయంభువుగా శివుడు..**

పరమశివుడు ఇక్కడ స్వయంభువుగా భక్తులకు అనుగ్రహాన్ని ప్రసాదిస్తుంటాడు.

**ఆధ్యాత్మికశిఖరం..**

మంచుకొండల్లోని కేదార్‌నాథ్ క్షేత్రానికి చేరుకోవడం అత్యంత శ్రమతో కూడుకున్న పని. కానీ శివానుగ్రహం భక్తుల్ని ఆ ఇబ్బందులనుంచి దూరం చేస్తుంది. ఇక్కడ ఆలయాన్ని పాండవులు నిర్మించారని తెలుస్తోంది. అనంతరం ఆదిశంకరాచార్యులు ప్రాచీన ఆలయానికి సమీపంలోనే ప్రస్తుతం మనం చూసే ఆలయాన్ని నిర్మించారు. ఎన్నో వందల సంవత్సరాలు మంచుతో కప్పబడిన మహాపుణ్యక్షేత్రం అనంతరం దర్శనమివ్వడం భగవద్ అనుగ్రహమే. ఆదిశంకరులు ఇక్కడి నుంచే కైలాసానికి చేరుకున్నట్టు ప్రాచీన గ్రంథాలు పేర్కొంటున్నాయి. ఆదిశంకరుల సమాధిని కూడా ఆలయ సమీపంలో దర్శించవచ్చు. మంచు కొండల నడుమ పెద్ద పెద్ద రాళ్లతో ఆలయాన్ని నిర్మించడం దైవానుగ్రహమని పెద్దలు చెబుతారు. ఆలయం ముందు భాగంలో కుంతీదేవి, పాండవులు, శ్రీకృష్ణ విగ్రహాలు వుంటాయి. ఆలయం ముందు నంది విగ్రహం వుంటుంది. ఆలయంలో పరమశివుడు సదాశివమూర్తిగా దర్శన మిస్తారు.



**కొండలనెక్కి... శ్రమను అధిగమించి..**

ఉత్తరాఖండ్‌లోని పవిత్రపుణ్యక్షేత్రాలైన కేదార్‌నాథ్, బద్రీనాథ్, యమునోత్రి, గంగోత్రిలను దర్శించుకోవడాన్ని మినీ చార్‌ధామ్ యాత్రగా పేర్కొంటారు. కేదార్‌నాథ్ ప్రయాణం క్లిష్టంగా వుంటుంది. రిషికేశ్ నుంచి గౌరీకుండ్ వరకు సులభంగా చేరుకోవచ్చు. గౌరీకుండ్ నుంచి గుర్రాలు, డోలీలు లేదా కాలినడక ద్వారా ప్రయాణించాల్సి వుంటుంది. హిమపాతంతో కూడిన ప్రతికూల వాతావరణంలో భక్తులు ప్రయాణించాలి. హెలికాప్టర్ల సర్వీసులను ఉత్తరాఖండ్ ప్రభుత్వం కల్పించింది. కానీ ఈ ప్రయాణానికి ఛార్జీలు ఎక్కువగా ఉన్నాయి. సముద్రమట్టానికి దాదాపు 3500 మీటర్ల ఎత్తులో వుండే కేదార్‌నాథ్‌ను చేరుకోవడంతో బడలిక మొత్తం ఎగిరిపోతుంది. ఆ నీలకంఠుని దర్శనంతో ఆధ్యాత్మిక అనుభూతి కలుగుతుంది.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# మీజిల్స్ రుబెల్లా వ్యాధిని 2020కి నిర్మూలనే లక్ష్యం

## డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ విజయలక్ష్మి


మాట్లాడుతున్న డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ విజయలక్ష్మి

నర్సీపట్నం : మీజిల్స్ రుబెల్లా(తట్టు పొంగు) వ్యాధిని శాశ్వతంగా 2020 నాటికి పాలద్రోలడమే లక్ష్యంగా పని చేస్తున్నామని డిప్యూటీ డిఎం అండ్‌హెచ్ఓ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం జిల్లాలోని పలు పిహెచ్‌సిలను సందర్శించారు. వేములపూడి పిహెచ్‌సితో ఆశాడేలో పాల్గన్నారు. యూనిఫారం మందులు పంపిణీని పర్యవేక్షించారు. పిహెచ్‌సి పరిధిలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆశా, ఏఎన్ఎం, మెడికల్ ఆఫీసర్ల ద్వారా మీజిల్స్ రుబెల్లా కేసులను గుర్తించి వారి శాంపిల్స్‌ను డబ్ల్యూహెచ్ఓ(వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్) పంపుతామన్నారు. తద్వారా శాశ్వత నివారణకు ఉపక్రమిస్తా మన్నారు. జనవరి 2017 నుండి నమోదైన బాలింతలకు, గర్భిణీలకు ప్రధానమంత్రి మాతృ అభియాన్ పథకం ద్వారా రూ.6వేలు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేశామన్నారు. మొదటి కాన్పు వారికి ఇది పూర్తిగా వర్తిస్తుందని తెలిపారు. ఇమ్యునైజేషన్ పూర్తయిన తర్వాత వరకూ నాలుగు దశలలో 6వేలు నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాకు వెళ్లడం జరుగుతుందన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేటన్లుకి ప్రత్యేక డ్రైవ్ వచ్చే ఏడాదిలో రూరల్ జిల్లాలోని పలు పిహెచ్‌సి, సిహెచ్‌సి, ఏరియా ఆసుపత్రులలో నిర్వహిస్తామన్నారు.

కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సౌమ్య, హెల్త్ సూపర్‌వైజర్లు స్వాము, గంగ, వరలక్ష్మి, రమాకాంత్, స్టాప్‌నర్సులు, ఆశలు పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల నిర్మాణమే అందరి లక్ష్యాలు

## ఉరుకులు, పరుగులు పెడుతున్న అధికారులు


గ్రామాల్లో పర్యటిస్తున్న అధికారులు

నర్సీపట్నం : మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాలు పూర్తి కాకపోతే జీతాలు నిలిపివేస్తామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆదేశించడంతో జిల్లా స్థాయి అధికారుల సైతం గ్రామాల్లో తిరుగుతున్నారు. నర్సీపట్నం, నాతవరం, మాకవరపాలెం, గొలుగొండ మండల ప్రత్యేక అధికారులు, ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిడిఒలు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అంగన్వాడీ కార్యకర్తలు సంయుక్తంగా మరుగుదొడ్లు నిర్మించని వారి ఇంటి ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేటర్ ఏడి, మండల ప్రత్యేకాధికారి సిహెచ్.మహాలక్ష్మి, ఎంపిపి సుకల రమణమ్మ, ఎంపిడిఒ జయమాధవి, మాజీ సర్పంచ్ బోళెం నర్సింహమూర్తి, అంగన్వాడీ కార్యకర్తలు ఆశాజ్యోతి, దేవి, దేవుడమ్మ, రేవతి పాల్గొన్నారు.


# ఆత్మహత్యకు పాల్పడిన డిగ్రీ విద్యార్థిని

**- వివరాలు తెలియజేసేందుకు నిరాకరించిన బంధువులు**
**- భిన్న కథనాలు వినిపిస్తున్న స్ధానికులు..**

చోడవరం : మండలంలోని గాంధీగ్రామం లక్ష్మీనగర్‌కు చెందిన రప్ప హరిత (19) సోమవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడినట్లు పట్టణ ఎస్సై కె.మల్లేశ్వరరావు తెలియజేసారు. దీనిపై వివరాలు ఇలా ఉన్నాయి. మృతురాలు హరిత స్ధానిక విద్యార్ధి కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. డిగ్రీ పరీక్షలు సరిగా రాయనందున హరిత ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు చెబుతున్నారు. మృతురాలు తండ్రి రామారావు ఇదివరకే చనిపోగా తల్లితోబాటు తన సోదరుల ఇంటి వద్ద వారు నివాసం ఉంటున్నారు. విద్యార్ధి కాలేజీలో డిగ్రీ పరీక్షకు హాజరైన మృతురాలు హరిత, పరీక్షలు సరిగా రాయలేదని బంధువలకు చెప్పినట్లు సమాచారం. సోమవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడటానికి కొంత సమయం ముందు, నేను ఆత్మహత్యకు పాల్పడుతున్నాను అంటూ 108కు మృతురాలు హరిత ఫోనుతో ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు. అయితే వాస్తవ పరిస్ధితి చూస్తే అందుకు భిన్నంగా ఉంది. మృతురాలు హరితను చూసేందుకు, ఆమె బంధువులు, సోదరులు మీడియాను అడ్డగించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కనీసం వివరాలు చెప్పేందుకు సైతం వారు నిరాకరించి, మీడియాతో ఘర్షణకు దిగారు. శవ పంచనామా అనంతరం పోస్టుమార్టంకు తరలించారు. కనీసం మార్చురీ వద్ద కూడా మృతురాలి ఫోటోలు తీసేందుకు బంధువులు అడ్డగించారు. ఈ నేపథ్యంలో వేరే కారణాలతో హరిత ఆత్మహత్యకు పాల్పడిందా లేదా బంధువులే ఆమెను హత్య చేసి, ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారా అనేది అంతుబట్టని విషయం. దీనిపై ఎస్సై మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు ఆత్మహత్యగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైతుల అభివృద్ధికి ప్రభుత్వ అధిక ప్రాధాన్యత

**- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మానవ వనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు**
**- వ్యవసాయ రంగానికి రూ.62వేల కోట్ల ఖర్చు - రూ.24,500 కోట్ల రైతు రుణమాఫీ**
**- 54.98 కుటుంబాలు లబ్ధి - ఘనంగా ప్రపంచ నేల దినోత్సవం**
**- 96మంది రైతులకు ట్రాక్టర్లు పంపిణీ**



విజయనగరం : రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మానవ వనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళ వారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో స్ధానిక ఆనంద గజపతి ఆడిటోరియంలో ప్రపంచ నేల దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.62వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించి ఖర్చు చేస్తోందని స్పష్టం చేశారు. భూసారం, పంటల విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.257కోట్ల వ్యయంతో 10,300 ట్రాక్టర్లను రైతులకు పంపిణీ చేస్తున్నా మన్నారు. రూ.24,500 కోట్ల రైతు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని, రైతు రుణమాఫీ వలన 54.98 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలిగిందన్నారు. రాష్ట్ర గనులు, భూగర్భశాఖ మంత్రి ఆర్.వి.సుజయ కృష్ణరంగరావు మాట్లాడుతూ అధిక స్థాయిలో రసాయన ఎరువులు వినియోగించడం వలన భూసారాన్ని కోల్పోతున్నామన్నారు. వ్యవసాయ రంగంపై ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తోందన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షురాలు శోభ స్వాతిరాణి మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నాయని, భూసారంపై రైతులను అవగాహన లేకుండా పంటలు వేయడం వలన నష్టపోతున్నారన్నారు. అధిక మొత్తంలో ఎరువులు వినియోగం వలన భూసారం పోతుందని ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.

స్థానిక శాసన సభ్యులు మీసాల గీత మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1లక్ష 50వేల రాయితీపై ట్రాక్టర్లు పంపిణీ చేస్తుందన్నారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన వ్యవసాయ ఉపకరణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సభాధ్యక్షులు జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో 60శాతం పైబడి వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. మూడవ విడతలో రూ.75కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. 546మంది రైతులకు ట్రాక్టర్లు పంపిణీ చేస్తామన్నారు.

### 96 ట్రాక్టర్లు పంపిణీ

ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా రూ.1.50 లక్షల రాయితీపై 96ట్రాక్టర్లను ముందుగా పంపిణీ చేశారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు పతివాడ నారాయణస్వామి, డా.కె.ఎ. నాయుడు, బొబ్బిలి చిరంజీవులు, ప్రసాదలు రామకృష్ణ, బలగం కృష్ణమూర్తి, టి.రమణ, మహంతి చిన్నంనాయుడు, శోభ హైమావతి, జెడి లీలావతి, ఎఆర్ఎస్.నందు, ఆశాదేవి, శ్రీనివాసరావు, జమున, పాత్రో, లక్ష్మణ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కుమారుడు అదృశ్యంపై తల్లి ఫిర్యాదు

అనకాపల్లి : కుమారుడు అదృశ్యంపై తల్లి ఫిర్యాదు చేసిన సంఘటన అనకాపల్లిలో చోటుచేసుకుంది. మండలంలో కొత్తూరు పంచాయితీ సాయినగర్‌కి చెందిన, గొర్లి లక్ష్మణ్, 25 మంగళవారం ఉదయం తెల్లవారు ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో లక్ష్మణ్ తల్లి గొర్లి రమణమ్మ మంగళవారం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రకారం పట్టణ సిఐ విద్యాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సంబరాలు చేస్తున్న పార్టీ కార్యకర్తలు

## సంబరాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు




అనకాపల్లి : కాంగ్రెస్ పారీ జాతీయ అధ్యక్షునిగా రాహుల్ గాంధీని, నియామకం పట్ల, అనకాపల్లి పట్టణ అధ్యక్షులు అయ్యార్ గంగాధర్ (లాయర్) ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నెహ్రూచౌక్ జంక్షన్‌లో బాణా సంచా కాల్చి, సంబరాలు నిర్వహించారు. హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోరిబిల్లి పరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతి పాలిటెక్నిక్‌లో మెగా జాబ్ మేళాకు మంచి స్పందన



అచ్యుతాపురం: ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు మంచి స్పందన వచ్చిందని కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరావు అన్నారు. 11 పరిశ్రమల ప్రతినిధులు ఐటిఐ, డిప్లొమా, డిగ్రి, అభ్యర్ధులకు ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఈ జాబ్ మేళాకు 300 మంది విద్యార్ధులు హాజరు కాగా వీరిలో అమ్కో బ్యాటరీస్ పరిశ్రమలో 27 మంది ఉద్యోగ అర్హతలు సాదించినట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్ధులను కళాశాల ప్రిన్సిపల్, కళాశాల చైర్మెన్ దర్మిరెడ్డి ప్రసాద్ అభినందించారు.

# రమేష్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

దేవరాపల్లి : సి ఐ టి యు జిల్లా కార్యదర్శి కా ఎస్ రమేష్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి చెరుకు రాజు అన్నారు .మండల కేంద్రం దేవరాపల్లి లో కార్మిక నేత రమేష్ సంస్మరణ సభ జరిగింది .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్ధి దశ నుంచే ప్రజా సమస్యలపై పనిచేసే నాయకుడు మన మధ్య లేక పోవడం విచారకరమన్నారు,అనంతరం రమేష్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు. ఈ కార్యక్రమంలో కె .అప్పారావు ,ఆశా, టి .సుజాత ,ఎస్ .ఈశ్వరమ్మ ,కె .పద్మ ,ఇంద్ర కుమారి ,వర లక్ష్మి , ఐ.ఈశ్వరావు పాల్గోన్నారు.

# 15వవార్డులో ప్రజాదర్బార్



విశాఖపట్నం: దొండపర్తి, పరదేశమ్మ కోవెల దరి, ప్రజాదర్బార్ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం జరిగింది. 15,31,44 వార్డుల ప్రజల సమస్యలను స్వయంగా తాను అడిగి తెలుసుకున్నారు. 15వవార్డులో పట్నాల లక్ష్మికి కుట్టుమిషన్‌ను అందజేశారు. అలాగే భర్తను పోగొట్టుకున్న గుండె వెంకట నాగపద్మావతి అనే లబ్ధిదారునకు చంద్రన్న బీమా కానుకగా రెండు లక్షలను అందజేశారు. ఈ కార్యరకమంలో 15వవార్డు అల్లూరి సత్యనారాయణరెడ్డి, 31వవార్డు నాగేంద్ర, 44వవార్డు చిన్నకుమార్, జివియంసి అధికారులు నల్లయ్య, రమణమూర్తి, టీడీపీ నాయకులు కోటేశ్వరరావురెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, వెంకన్న, శంకరారవు, శివప్రసాద్, పి.వి.రమణ, గొలగాని బుజ్జి, గంట్యాడ శంకరరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అభ్యున్నతికి తమప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

## ప్రభుత్వ విప్ కిడారి సర్వేశ్వర్రావు



అనంతగిరి : మండలంలో కాశీపట్నం పంచాయతీ బంగారమ్మపేట గ్రామంలో ప్రభుత్వ విప్ కిడారిసర్వేశ్వర్రావు పర్యటించారు మహిళలు అభ్యున్నతికి తమప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అరకులోయ శాసనసభ్యుడు కీడారిసర్వేశ్వర్రావు అన్నారు ఈపర్యటనలో మహిళలు తోమాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నారని డ్వాక్రా ఋణములు ట్రైకారుఋణములు ప్రతి గ్రామమునకు మంచినీరు యన్టీఆర్ ఇండ్లు పక్కారోడ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. ఇంతవరకు ఎప్పుడూ జరగని అభివృద్ధి ఇప్పుడు జరుగుతుందని అన్నారు కనుక మహిళలు అందరూ పెద్దమనసు తో తెలుగుదేశం ప్రభుత్వం ను చంద్రబాబు నాయుడు గారిని ఆశీర్వదించా లని కోరారు ఈకార్యక్రమంలో బంగారమ్మపేట గ్రామంలో గలమహిలందరకు చీరలు పంపిణీ చేసారు మండలపరిషత్ అద్యక్షురాలు శ్రీమతి గుజ్జెలపైడితల్లి స్తానిక సర్పంచ్ శిరగందేవుడు పుష్పానందం. తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు అంటిపర్తి బుచ్చిబాబు. కార్యధర్శి. తడ బరిక ఆనంద్ బిడ్డగంగులు. శిరగంరామునాయుడు వీరన్న ధొర మండల మహిళ అధ్యక్షురాలు కొర్రసుసీల. నిర్మల. కొత్తూరు సర్పంచ్ దుడ్డు సోములు పంచాయతీ ఉపసర్పంచ్ రాంబాబు పాల్గొన్నారు

# ఇసుక అక్రమ రవాణా పై విజిలెన్సు దాడి...

## పది పెద్ద లారీలను పట్టివేత


**10 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోని దర్జాగా ఇసుక రవాణా**



పెందుర్తి : అందరు చుస్తుండాగానే 10 కోట్లు రూపాయులు విలువ చేసే ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోని ... ఆ స్దలంలో దర్జాగా ఇసుక అక్రమ రవాణా దందా నిర్వహిస్తున్నా లారీలపై విజిలేన్సు అండ్ ఏన్‌పోర్సుమెంటు అధికారులు మంగళవారం సాయింత్రరం దాడులు నిర్వహించారు. సూమారు 10 పెద్ద లారీలతో నిల్వ ఉంచిన ఇసుకను సీజ్ చేసారు. ఈ సంఘటన విశాఖపట్నం జిల్లా, చినముషిడివాడ గణేష్‌నగర్ కాలనీలో వెలుగు చుసింది. ఈ కాలనీలో రోడ్డుకు ఆనుకోని 2 ఏకరాలకు పైగానే ప్రభుత్వ భూమి ఉంది. దీని విలువ సూమారు 10 కోట్లు పైగానే ఉంటుంది. కొంత మంది అధికార పార్టీ నేతల అండ దండలతో ఏన్నో ఏళ్ల నుంచి ఇసుక దందా సాగిస్తూన్నారు. ఈ ఇసుక యార్డులో నిరంతరం 100 లారీల వరకు అక్రమ రవాణా సాగిస్తూన్నారు. ఈ దందాపై విశాఖపట్నం విజిలేన్సు డి.ఎస్.పి. సి.ఎం.నాయుడు, సి.ఐ రమేష్, ఇతర సిబ్బంది ఆకస్మిక దాడులు జరిపారు. ఇదే కాలనీలో రెండు చోట్ల సూమారు 10 పెద్దలారీ లతో నిల్వ ఉంచిన ఇసుకను పట్టుకున్నట్లు డి.ఏస్.పి సి.ఎం.నాయుడు విలేఖరులకు వివరించారు. ఈ లారీ లను సీజ్ చేసి స్దానిక మండల రెవెన్యూ అధికారులకు, పోలీసులకు అప్పగిస్తామని ఆయన వివరించారు.



# శ్వాసకోస వ్యాధులపై అవగాహన కలిపించాలి



అచ్యుతాపురం : స్వాసకోస వ్యాదులపై ప్రజలకు అవగాహన కలిపించాలని సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి అన్నారు. మంగళవారం స్ధానిక ప్రాదమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలతో నెలవారి సమావేశం జరిగింది.

ఈ సమావేశం పాల్గొన్న ఆయన మాట్లాడుతూ స్వాసకోస వ్యాదులు గాలి ద్వారా వ్యాప్తి చెందుతాయన్నారు. గ్రామాల్లో ఆశా కార్యకర్తలు గృహాలను సందర్శించేటప్పుడు స్వాసకోస (నెమోనియా, క్షయ) వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు బి.ముత్యాలనాయుడు, పి.అనురాధా, ఆరోగ్య సహాయకులు లండా అప్పలకొండ, ఆర్ అనురాదా, దాలమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

2018 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్ కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749, 2781865

# ఉపరాష్ట్రపతిని కలిసిని సిఎం, మంత్రులు



యానాం : జనవరి 6,7,8 తేదీలలో యానాంలో జరగనున్న ప్రజా ఉత్సవాలు, ఫలపుష్ప ప్రదర్శనకు రావలసిందిగా ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడును పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణసామి, ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావుతోపాటు మంత్రి వర్గ సభ్యులు ఆహ్వానించినవారిలో ఉన్నారు. మంగళవారం ఉదయం న్యూఢిల్లీలోని ఉపరాష్ట్రపతి భవనంలో ఆయనను కలిసి దుశ్శాలవతో సత్కరించి వేడుకలకు హాజరుకావలసిందిగా ఆహ్వానించారు. యానాంలో ప్రతియేడాది సంక్రాంతి పర్వదినాన్న ముందుగా ఈ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఈ వేడుకలలో ముఖ్యఅతిధిగా హాజరుకావాలని ఆహ్వానించారు. ఉపరాష్ట్రపతిని కలిసినవారిలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి వి. కందసామి, ప్రజాపనుల శాఖ మంత్రి ఎ.నమ్మశివాయం, తదితరుల పాల్గొన్నారు.

# దేవుడు పిలుపుతో వివాహిత ఆత్మహత్య



తాళ్లరేవు : దేవుడ్ని పూజించలేకపోవడంతో, అలాగే భర్తతో కాపురం చేయలేనని దేవుడు తనను రమ్మన్నాడంటూ జార్జిపేటకు చెందిన వివాహిత యేళ్ళ గాయత్రి (20) ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు కోరంగి ఎస్ఐ సుమంత్ తెలిపారు. కోరంగి ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గాయత్రి నాల్గు ఏళ్ళ నుండి క్రీస్టయన్ మతంలో చర్చిలకు వెళుతూ దైవ కార్యక్రమాలలో పాల్గొనేదని ఇటీవల సత్యమూర్తితో 10 రోజల క్రితం వివాహం జరిగింది. పెళ్ళైననాటి నుండి దేవునికీ సేవచేయడానికి వీలు పడటంలేదని భర్తతో కాపురం చేయలేకపోతున్నాని తాను చనిపోతానని కుటుంబ సభ్యుల ఎదుట పీక నొక్కుకుంటూ బయపెట్టేదని తనను దేవుడు పిలుపిస్తున్నాడంటూ కుటుంబ సభ్యులవద్ద బాధపడేదని మానసిక స్థితి బాగులేదని కుటుంబ సభ్యులు ఆమెను వారించేవారన్నారు. మంగళవారం ఉదయం అందరూ బయటకు వెళ్ళన తరువాత ఉదయం 8.30 గంటలలకు ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని అంత్య క్రియలకు బందువులకు అప్పగించారు. తాళ్లరేవు తాహసీల్దారు లోధా జోసఫ్ మృత దేహాన్ని పరిశీలించి జరిగిన ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఇటీవల కర్పమండలంలో దేవుడు పిలుస్తున్నాడంటూ ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మహిళలు ఆత్మహత్యచేసుకున్న ఘటన మరువకముందే ఈ ఘటన చొటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇటువంటి ఘటనకు ఎవ్వరూ పాల్పడకూడదని తాహశీల్దారు, ఎస్ఐలు విజ్ఞప్తిచేశారు.

# ఉద్యమం అగదు

## - ఉద్యమానికి తాత్కాలికంగా బ్రేక్ - రిజర్వేషన్ బిల్లుపై భిన్నాభిప్రాయాలు

పెద్దాపురం : కాపులకు 5 శాతం రిజర్వేషన్ బిల్లు పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన నేపథ్యంలో కాపునేతలు అనేక అనుమానాలు, భిన్నాభిప్రాయాల వ్యక్త పరుస్తున్నారు. అసెంబ్లీమోదం హడాబిడిగా ఆమోదింపజేసి సమస్యను కేంద్రం మీదకు నెట్టినట్లుందని రిజర్వేషన్లు ప్రక్కదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని అంటున్నారు. అసెంబ్లీ ఆమోదం ఉన్నప్పటికి 9వ షెడ్యూలలో చేర్చి పార్లమెంటు ఆమోదం పొందవలసి ఉన్నదని అంటున్నారు. అయినప్పటికి దేశ సర్వోన్నత న్యాయస్థానం రిజర్వేషన్లు 50 శాతం మించ రాదన్న నిబంధన ఉన్నందున కాపులను బిసిలో చేర్చడం అసాధ్యమని అంటున్నారు. 2018 మార్చి నాటికి కాపు రిజర్వేషన్‌కి చట్టబద్ధత రాకపోతే తమ నాయకుడు, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం తీసుకొనే ఏ నిర్ణయానికైన కట్టుబడి పోరాడతామని కాపు జెఎసి నేతలు ఆకుల రామకృష్ణ, వాసిరెడ్డి ఏసుదాసు, తాతాజీ రాజీవ్, విష్ణు, ప్రకాష్, మోహన్ ఎం. చంటిబాబు, సుబ్రమణ్యం తదితర కాపు జేఏసి నేతలు తెలిపారు.

# షటిల్ ట్రోఫీ విజేత రాయల్ యూత్ క్లబ్



భీమునిపట్నం : చిట్టివలస బీ పి బజోరియా షటిల్ క్లబ్ ఆద్వర్యంలో నిర్వహించిన చాలెంజర్స్ షటిల్ టోర్నమెంట్ సినియర్స్ విబాగంలో విన్నర్స్‌గా రాయల్ యూత్ క్లబ్ ,రన్నర్స్ గా అర్చనా క్లబ్, మొదటి రన్నరప్‌గా సిక్స్ టీన్ ఫెదర్స్ జట్లు నిలిచాయి.

ఇందులో మొత్తం 102జట్లు పాల్గొన్నాయి. జూనియర్స్ విబాగంలో నవచైతన్య యూత్ విన్నర్స్‌గా, బీ పి బజోరియా క్లబ్ రన్నర్స్‌గా, మొదటి రన్నరప్‌గా ఎన్ సి వై , సిక్స్ టీన్ ఫెదర్స్ రెండో రన్నరప్‌గా నిలిచాయి. మాస్టర్ విబాగంలో అర్చనా క్లబ్ విన్నర్స్‌గా, బీ పి బజోరియా క్లబ్ రన్నర్స్‌గా , మొదటి రన్నరప్‌గా బీ పి బజోరియా క్లబ్ నిలిచాయి. బెస్ట్ ప్లయర్‌గా నవచైతన్య యూత్ సాయి, టోర్నమెంట్ అఫ్ ది ప్లయర్ గా బీ పి బజోరియా క్లబ్‌కు చెందిన డిల్లీ ఎంపికయ్యారు.వీరికి మాజీమంత్రి ఆర్ ఎస్ డి.పి.ఏ .ఎన్ రాజు, భీమిలి ఇన్ ఛార్జ్ చిక్కా విజయ బాబు మాజీ ఎం.పి.పీ.లు కోరాడ రాజబాబు, గాడు.వెంకటప్పడు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి టౌన్ టి.డి.పి.అద్యక్షులు గంటా.నూకరాజు, టిడిపి. నాయుకులు డక్కన్ శ్రీను క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ కొండపేట సందర్శన

భీమునిపట్నం : భీమిలి జోన్‌లో గల తగరపువలస కొండపేట కాలని, కొండపేటలో జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడు, సిబ్బంది పర్యటించారు రోడ్ ల పైన కాలువలలో ఉన్న చేత్తలను తొలగించమని సంబందిత శానిటేషన్ అధికారులను సూచించారు. ఈ ప్రాంతంలో ప్రజలకు డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు ప్రభల కుండా జాగ్రతలు తీసుకోవాలని నీటిని నిల్వ వుంచకుండా చూసుకోవాలని వుంచేతే దోమలు పెరుగుతాయని వాటివల్ల వ్యాదులు వస్తాయని అన్నారు. సదరు ప్రాతంలో పాత మరుగు దొడ్లు పాడై పోవడం వల్ల వాటిని వాడ వద్దని సూచించారు. ఏమైనా సౌకర్యాలు కావాలంటే కార్యాలయం శానిటేషన్ అధికారిని సప్రదించాలని కోరారు.

# బిసి., ఇబిసి యువతీ యువకులకు ఉపాది అవకాశాలు

రావులపాలెం : ఎపిలో వెనుకబడిన తరగతుల సహకార ఆర్ధిక సంస్థ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన యువతీ యువకులు స్వయం ఉపాదికై స్కిల్ డవలప్‌మెంటు ట్రైనింగ్, ఉద్యోగాల కోసం ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందని ఎమ్‌పిడివో వై. ఉమా మహేశ్వరరావు తెలిపారు. ఆసక్తి గల బిసి అభ్యర్థులు డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.ఎపిబిసిసిఎమ్ఎస్.ఇన్ వెబ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని వారు సూచించారు. సర్వే, ఫర్నిచర్ తయారు చేయుట, టైలరింగ్ కోర్సులలో శిక్షణ వంటివాటిపై శిక్షణ ఇచ్చి ఉపాది అవకాశాలు కల్పిస్తారని ఆయన తెలిపారు.

# మహిళలకు జాబ్ కార్డ్స పంపిణి



భీమునిపట్నం: భీమునిపట్నం మండలం రేఖవానిపాలెం మూల కుద్దు పంచాయితీలలో మహిళలకు జాబ్ కార్డ్సలను ఎం.పి.పి. యరబాల క్రిష్ణవేణి పంపిణి చేశారు. కుటుంబఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు కల్పన నిమిత్తం కార్డులను పంపిణి చేసామని అమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు పంచాయితీల సర్పంచ్ లు గ్రామస్తులు పాల్గొన్నారు .

# రబీ సాగుకు నీరు విడుదల

ఆలమూరు : మండలంలో రాబోయే రబీ సాగుకు మంగళవారం సాగునీటి సంఘాల ప్రతినిధుల సమక్షంలో ఇరిగేషన్ అధికారులు నీటిని విడుదలచేసారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఈ కె.శివకుమార్ మాట్లాడుతూ మండలంలో 10,600 ఎకరాలలో రబీసాగుకు ఈ నీరు విడుదలచేసినట్లు రైతులు ముందస్తు రబీసాగుకి ఆకుమడులు వేయటానికి సమాయత్తం కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ నాగిరెడ్డి వెంకటరత్నం, నీటి సంఘాల అధ్యక్షులు మెర్లగోపాలస్వామి, నామాల దేవప్రసాద్, రైతులు, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే వైఎస్సార్ ధ్యేయం



రావులపాలెం : రావులపాలెం కాలువ అవతల రామాలయం వద్ద వైఎస్సార్ కుటుంబ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సిపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ వైఎస్సార్ పార్టీ రాష్ట్రంలో వస్తే అమలు చేయబోతున్న నవరత్నాల పథకాల గురించి వివరించారు. ఈ సందర్భముగా వైఎస్సార్ సిపి కుటుంబ సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య, వైస్ ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, వార్డు మెంబరు తేతలి సూర్యనారాయణరెడ్డి, ఎమ్‌పిటిసి కొండేపూడి రామకృష్ణ, కర్రి వీర్రెడ్డి, గొలుగూరి మునిరెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, బొక్కా వెంకటలక్ష్మి, ద్వారంపూడి సుధాకరరెడ్డి, దొమ్మేటి అర్జునరావు, ఆలమూరు మండల కన్వీనర్ తమ్మన శ్రీను, జక్కంపూడి లక్ష్మీనారాయణ, కొవ్వూరి నాగిరెడ్డి, కామగళ్ళ మల్లేశం, ఇళ్ళ ప్రసాద్, బాబూరావు, పడాల పరమారెడ్డి, కొవ్వూరి సుధాకరరెడ్డి, రాచకొండ సతీష్, మనోహర్ రెడ్డి, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి యువజనోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ఆలమూరు : డిసెంబర్-6 నుండి 10వరకు ఆలమూరు ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, ఐపిటిఏ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే విద్యార్థి యువజనోత్సవాలకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక సమత కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ యువజనోత్సవాలలో భాగంగా సమత ఆఫీసు గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన భగత్‌సింగ్, చెగువెరా క్రీడా మైదానంలో కొత్తపేట, మండపేట నియోజకవర్గాల పరిధిలో కబడ్డీ, వాలీబాల్, షటిల్, చెస్, అభ్యుదయ భక్తిగేయాలు, అభ్యుదయ కవితలు, ఏకపాత్రాభినయాలుపై ఆటలపోటీలు నిర్వహించినట్లు వారు తెలిపారు. బుధవారం నుండి ప్రారంభమయ్యే ఈ పోటీలకు సీనియర్ కబడ్డీలో 15టీమ్‌లు, జూనియర్ కబడ్డీలో 21 టీమ్‌లు, వాలీబాల్ సీనియర్ టీమ్‌లో 7టీమ్‌లు, జూనియర్స్ 6టీమ్‌లు, అలాగే షటిల్‌లో 16టీమ్‌లు కాగా, చెస్ పోటీలలో 20మంది తలబడుతున్నట్లు కన్వీనర్ జి.ఆనంద్ తెలిపారు. ఈ సమావేశంలో కె.రామకృష్ణ, నూకపెయ్యి రాజారావు, వి.శ్యామ్, కోనాల అంబేద్కర్, కె.బి.ఆర్. సహవాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కాపుల రిజర్వేషన్లు ఉపసంహరించుకోవాలి

## ఎపి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బుగత నరిసింగరావు



విశాఖపట్నం : కాపుకలు 5 శాతం రిజర్వేషన్ ఇస్తామని చేసిన ప్రకటనను తక్షణమే ఉపసంహరించకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ బీసి సంక్షేమసంఘం జిల్లా ఆళ్యక్షుడు బుగత నరిసింగరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జివిఎంసీ గాంధీ విగ్రహం వద్ద మంగళవారం నిరసన చేపట్టారు. తొలిత గాంధీ విగ్రహానికి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అగ్రకులాలను బీసీల్లో చేర్చడం వలన బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కాపులను బీసీల్లో చేర్చిన సంఘటనపై బీసీలుగా ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిపై ఒత్తిడి తేవాలన్నారు. బీసీలు రాజ్యాధికారం బీసీ పార్టీతోనే సాధ్యంఅవుతుందని దీనికి బీసీ పార్టీ ఏర్పాటుకు సిద్ధమవుతామన్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గొలగాని కిషోర్ కుమార్ మాట్లాడుతూ శ్రీమంజునాథ కమిటీ నివేదికను తక్షణమే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రిపోర్టును పరిగణనలోకి తీసుకోకపోవడం రాజ్యంగ విరుద్ధమన్నారు. మొత్తం 34 శాతంలోకి వస్తే బీసీల పరిస్థితి ఎమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు రాజగిరి ఉదయగౌరి, గొర్లె శ్రీనువాసు నాయుడు, కొయలాడ మురళీ, లాడి కిషోర్ కుమార్, పొట్నూరి గుప్తా, పితాని ప్రసాద్ కంటుభుక్త రామానాయుడు, విశాఖ జిల్లా గౌరవ అధ్యక్షుడు కామన వెంకట సుబ్బారావు, మురళీ, యూత్ విభాగం అధ్యక్షుడు రాజశేఖర్, కిషోర్, బుగత ప్రసాద్, కనకల అప్పలరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్వఛ్ఛ పురస్కారాలకు పాఠశాలలు పరిశీలన

యానాం : పుదుచ్చేరి రాష్ట్రస్థాయిలో విద్యాశాఖ ద్వారా స్వచ్ఛ పాఠశాలలు ఎంపిక చేసేందుకు ప్రత్యేక కమిటీని ఎంపికచేసింది. పరిపాలనాధికారి దువులూరి సుబ్రమణ్యేశ్వర రావు నేతృత్వంలో 10 మంది సభ్యుల బృందం పాఠశాలల పరిస్థితులను క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టింది. యానాంలో శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు ప్రభుత్వం జూనియర్ కళాశాలతో పాటు 36 పాఠశాలలు స్వచ్ఛ విద్యాలయ పోటీకి ఎంపిక అయ్యాయని వీటిని పరిశీలించి నిర్ణిత ప్రమాణాలతో ఉన్న పాఠశాలను అవార్డుకు సిఫార్సుచేస్తామని సర్వశిక్షాభియానం కోఆర్డినేటర్ కమిడి ప్రభాకర్ తెలిపారు. రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను తనిఖీ చేసేందుకు అధికారులు వెళ్ళగా మెట్లు క్రింద ఏర్పాటుచేసిన కొత్త ఆర్ఒ ప్లాంట్ కనిపించలేదు. బాలికల టాయిలెట్‌లో చేతులు కడుకోవడానికి వాష్‌బేసిన్ లేదు. భవనంపైకి వెళ్ళేందుకు ఉన్న మెట్ల ప్రక్కన చెత్త కుప్పలు దర్శనం ఇచ్చాయి. జాకీర్ హుసేన్ ప్రాథమిక పాఠశాలలో మరుగు దొడ్లు, మంచినీటి ట్యాంకులో నీరు మార్చక పోవడం గుర్తించారు. విద్యాశాఖ కార్యాలయం ఉన్న తరగతుల గదుల వెనుక చిల్డ్రన్ ఆడిటోరియం పరిసరాలు చెత్తా కాగితాల ముక్కలతో అపరిశుభ్రత నెలకొంది. వీటిని అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి కాలేసాయినాథ్, ఇన్‌ఛార్జి ఇఇ అమీర్ హుసేన్, ఆసుపత్రి డిడి. ఎంవిఎస్ ప్రసాద్, కె. విజయలక్ష్మీ, డి. విజయలక్ష్మీ, జెఇ. ఎ. భగవాన్, బృందం తదితరుల పాల్గొన్నారు.

# 11 నుండి భవన నిర్మాణ కార్మికులకు న్యాక్ శిక్షణ : గల్లా

అమలాపురం : భవన నిర్మాణరంగ కార్మికుల నైపుణ్యాన్ని మరింతగా పెంపొందించి వారి సంపాదనా సామర్ధ్యాన్ని అభివృద్ధిపర్చే విధంగా తీర్చిదిద్దటానికి నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్ న్యాక్ అమలాపురం సెంటర్ నందు డిసెంబరు 11వ తేదీ నుండి 15 రోజుల పాటు ఎలక్ట్రికల్, పెయింటింగ్, తాపీ పని కార్మికులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణరంగ కార్మికుల సంక్షేమ మండలి సభ్యుడు గల్లా రాము తెలిపారు. స్థానిక న్యాక్ సెంటర్‌లో 2013 నుండి నేటి వరకు 2200 మంది భవన నిర్మాణ రంగ కార్మికులు శిక్షణ పొందారని ఆయన తెలిపారు. శిక్షణ సమయంలో యూనిఫారం, స్టేషనరీ, హెల్మెట్, షూ, భోజన, వసతి, ఉచితంగా కల్పించబడుతుందన్నారు. శిక్షణ అనంతరం 4 వేల రూపాయలు స్టై ఫండ్ ఇస్తారన్నారు. 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలోపు కార్మికులు శిక్షణ పొందటానికి అర్హత అని, కార్మికులకు ప్రాథమిక స్థాయి నైపుణ్యాలను నేర్పి నిర్మాణ రంగంలో నైపుణ్య కార్మికులుగా జీవితాన్ని ఆరంభించటానికి సరిపడే శిక్షణ అందించడం న్యాక్ ఉద్దేశ్యమని రాము వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్ధులు ఎక్కడైనా ఉపాధి పొందేందుకు వీలయ్యే విధంగా న్యాక్ సర్టిఫికెట్ జారీ చేస్తారన్నారు. శిక్షణలో ఉత్తీర్ణులైన కార్మికులకు ప్రైవేటు నిర్మాణ రంగలో ఉపాధి పొందేందుకు తగిన సహకారం న్యాక్ సంస్థ అందిస్తుందన్నారు. శిక్షణ పొందటానికి కార్మికులు ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, సంక్షేమ మండలిలో సభ్యునిగా గుర్తింపు కార్డు జిరాక్స్, నాలుగు ఫొటోలను అమలాపురం న్యాక్ కేంద్రంలో అందజేయాలని రాము తెలిపారు. రాష్ట్రలో 12 జిల్లాల్లో న్యాక్ సంస్థ ఆధ్వర్యంలో 1590 మంది కార్మికులకు శిక్షణ నిర్వహించనున్నట్లు రాము చెప్పారు.

# 12న ఓడలరేవులో బాడీ బిల్డింగ్ పోటీలు





అమలాపురం : స్వామి వివేకానంద జయంతి, నేషనల్ యూత్ డే సందర్భంగా జనవరి 12వ తేదీన అల్లవరం మండలం ఓడలరేవులో బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ తెలిపింది. ఓడలరేవులో సముద్ర రిసార్ట్, కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వరరావు తెలిపారు. కోనసీమ పరిధిలోని వారంతా ఈ శరీర ధారుఢ్య పోటీల్లో పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ పోటీలను ఇన్విటేషన్ కాంపిటేషన్‌గా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అసోసియేషన్ అధ్యక్షులు వంటెద్దు వెంకన్నాయుడు, ప్రతినిధులు కంకిపాటి వెంకటేశ్వరరావు, చిక్కం రాజబాబు, కొప్పిశెట్టి వాసు, వాసా నగేష్, కట్టా శ్రీను, యాళ్ళ జీవన్, వల్లూరి విజయ్, సూరంపూడి త్రిమూర్తులు, బీరా రాజశేఖర్, చిక్కం రాజబాబు, కరాటం రవి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకోనున్న రాజమౌళి!

## చరణ్-తారక్ సినిమాలో నో గ్రాఫిక్స్!



దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో.. రామ్‌చరణ్, ఎన్టీఆర్‌ల మల్టీస్టారర్ చిత్రం రాబోతున్న సంగతి తెలిసిందే. రాజమౌళి తన ట్విటర్ ఖాతాలో చరణ్, తారక్‌తో కలిసి దిగిన ఫొటో పోస్ట్ చేయగానే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ సినిమాకి యమధీర అనే టైటిల్ అయితే బాగుంటుందని అభిమానులు భావిస్తున్నారు. క్రీడా నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో తారక్, చరణ్ బాక్సర్లుగా నటించనున్నారు. అయితే ఈ సినిమాలో రాజమౌళి ఎలాంటి గ్రాఫిక్స్‌తో కూడిన సన్నివేశాలను తెరకెక్కించడంలేదట. రాజమౌళి సినిమాలంటేనే కళ్లుచెదిరే గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్స్‌తో వినోదాన్నిస్తాయి. కానీ, ఈ సినిమాలో ఎలాంటి గ్రాఫిక్స్‌ను వాడటంలేదని టాలీవుడ్ వర్గాల సమాచారం. ఈ సినిమాకి రాజమౌళి తండ్రి, ప్రముఖ రచయిత విజయేంద్ర ప్రసాద్ కథ సిద్ధం చేస్తున్నారు.

బాహుబలి చిత్రాల విడుదల ఆలస్యానికి ప్రధాన కారణాల్లో గ్రాఫిక్స్ కూడా ఒకటి. ఆ చిత్రాల తర్వాత వీఎఫ్ఎక్స్‌తో పని లేకుండా సినిమా చేస్తానని రాజమౌళి బాహుబలి2 విడుదల సందర్భంగా చెప్పుకొచ్చారు. మరి ఏం జరుగుతుందో చూడాలి. ప్రస్తుతం రామ్‌చరణ్ సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న రంగస్థలం చిత్రంతో బిజీగా ఉన్నారు. ఇందులో చరణ్‌కి జోడీగా సమంత నటిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. మరోపక్క తారక్‌త్రివిక్రమ్ దర్శకత్వంలో రానున్న చిత్రంలో నటించనున్నారు. ఈ రెండు సినిమాలు పూర్తయ్యాక చరణ్, తారక్.. జక్కన్న చిత్రంలో నటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### యంపి ముత్తంశెట్టికి ధన్యవాదాలు తెలిపిన

# కాపుసంఘం ప్రతినిధులు



గాజువాక: అనకాపల్లి తెదేపా యం.పి. ముత్తంశెట్టి శ్రీనివాస్‌కు

అఖిల భారత కాపు సమాఖ్య ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. కాపులను బీసీలో చేర్చుతూ ఎపి అసెంబ్లీలో తీర్మానం చేసిన సందర్భంగా మంగళవారం విశాఖ ఎయిర్‌పోర్టుకి విచ్చేసిన యం.పి. ముత్తంశెట్టి శ్రీనివాస్‌ను అఖిల భారత కాపు సమాఖ్య ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛాన్నిచ్చి, శాలువా కప్పి సత్కరించి, కృతజ్ఞతలను తెలిపారు. ఈ సందర్భంగా యం.పి ముత్తంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తెదెపా ఎన్నికలల్లో ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చుతుందని, అందులో భాగంగానే కాపులను బీసీలో చేర్చే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని అన్నారు. కాపులందరూ తెదేపా వైపే ఉన్నారని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత కాపు సమాఖ్య నాయకులు కర్ణంరెడ్డి నర్శింగరావు, కేదారి లక్ష్మి, పొట్టిమూర్తి, బద్ది శిరీష, సీతారమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కుక్కపిల్ల నాటిక



అనకాపల్లి: జార్జిక్లబ్ ఆవరణలో నిర్వహించిన కుక్కపిల్ల నాటిక ఆకట్టుకుంది. శ్రీ భారతుల రామకృష్ణ రచించిన నాటికకు జె. సుబ్రహ్మణ్య సతీష్ దర్శకత్వం వహించారు. నాటికను సి.ఐ విద్యాసాగర్ ప్రారంభించారు. మధ్య తరగతి కుటుంబంలో ఉమ్మడి జీవనం సాగిస్తున్న మనుషుల మధ్య ఆప్యాయతలు, అనుబంధాలు పంచుకుంటూ కష్టసుఖాలు పంచుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ఆస్తులు అంతస్తులు పోయినా జీవనంలో ఆ దర్పాన్ని మాత్రం వీడరు. ఈ కథాంశంతో సాగిన నాటిక ప్రదర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమానికి జార్జిక్లబ్ అధ్యక్షులు కొణతాల మురళీకృష్ణ, కార్యదర్శి సూరిబాబు తదితరులు నాటికకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

రావికమతం : తన కుమార్తె అదృశ్యం అయిందని బాలిక తండ్రి ఫిర్యాదు చేసినట్లు కొత్తకోట ఎస్సై డి.శేఖరం తెలిపారు. మండలంలోని టి.అర్జాపురం గ్రామానికి చెందిన ఎత్తుల దేవి(15) ఆ గ్రామ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతుందన్నారు. ఈ నెల ఒకటో తేదీన పాఠశాల వెళ్లింది. ఉదయం 11 గంటల సమయంలో మా అమ్మకు బాగోలేదని, ఇంటికి వెళ్లి చూసి వస్తానని క్లాస్ టీచర్‌తో చెప్పి వెళ్లిందన్నారు. అలా వెళ్లిన దేవి ఎక్కడకు వెళ్లిందో తెలియదన్నారు. మూడు రోజులుగా బంధువుల ఇళ్ల వద్ద, పరిసర ప్రాంతాలలోను వెతకగా దేవి ఆచూకీ లేదన్నారు. దీంతో దేవి తండ్రి ఎత్తుల ఈశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వ్యవసాయశాఖ కార్యాలయంలో పిచ్చిమొక్కలు తొలగింపు

నర్సీపట్నం : స్థానిక వ్యవసాయశాఖ, హార్టికల్చర్ కార్యాలయం సమీపంలో పాములు అధికంగా ఉండటంతో మున్సిపల్ సిబ్బంది పొక్లెయిన్‌తో పిచ్చిమొక్కలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. తరచూ ఈ ప్రదేశంలో పాములు సంచరించడంతో సిబ్బంది భయాందోళన చెందుతుండటంతో దీనిపై మున్సిపల్ అధికారులకు తెలియజేస్తే వీటిని తొలగించి శుభ్రం చేసే పనులు చేపట్టారు.

## పిహెచ్‌సిలో కుక్క, పాము కాటుకు మందుల్లేవ్

నాతవరం : నాతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల కొరతతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. చాలా రకాల మందులను ప్రైవేటు మెడికల్ షాపులలో కొనుక్కొమంటున్నామని రోగులు అంటున్నారు. ఆరోగ్య కేంద్రంలో కుక్క కాటుకు, పాముకాటుకు మందులు లేవని చెబుతున్నారని గుమ్ముడిగొండకు చెందిన బయ్యపురెడ్డి సాంబమూర్తి, సత్యవతి చెబుతున్నారు.

## పీసా కమిటీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని వినతి

కొయ్యూరు : పీసా కమిటీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని పీసా కమిటీ అధ్యక్షులు దొండ ప్రసాద్ కోరారు. ఈ మేరకు ఎంపిడిఒ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దొండ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పిసా కమిటీకి గ్రామసభలు జరిపే అధికారం ఉన్న అందుకు విరుద్ధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. నేటికి కొన్ని గ్రామాల్లో పీసా కమిటీలు సభలు ఏర్పాటు చేయలేదని, దీని వలన గిరిజనులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారన్నారు. కనుక తక్షణమే పీసా గ్రామసభలు ద్వారానే పరిపాలన జరిగే విధంగా చేయాలని, గ్రామాల్లో సమస్యలు గ్రామాల్లోనే పరిష్కరించాలని, ప్రభుత్వ పథకాలు పీసా కమిటీకి తెలియజేయాలని పీసా లేని గ్రామంలో వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసా కమిటీ నాయకులు కన్నయ్యమ్మ, స్వామినాయుడు, వెంకట్రావు పాల్గొన్నారు.

## మొక్కల ఎదుగుదలకు సేంద్రియ ఎరువులు

రోలుగుంట : రోడ్డుకు ఇరువైపులా ఏడు గ్రామాల్లో నాటిన మొక్కలు పెంచేందుకు అవసరమైన ఎరువులు స్థానిక వెలుగు కార్యాలయానికి వచ్చాయి. వీటిని ఏపిఎం ఎం.లక్ష్మి స్థానిక స్త్రీశక్తి భవనంలో వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంతలం, కంచుగుమ్మల, జె.నాయుడుపాలెం, కొండపాలెం, జగ్గంపేట, రోలుగుంట, కె.నాయుడుపాలెం గ్రామాల రోడ్లకు ఇరువైపులా వివిధ జాతులకు చెందిన 3,346 మొక్కలను నాటించామన్నారు. వీటి సంరక్షణకు ఇప్పటికే గూడులు ఏర్పాటు చేయించామన్నారు. పెరుగుదల వేగవంతానికి సేంద్రియ ఎరువులను ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. వీటి సమాచారాన్ని ఇప్పటికే సర్పంచ్‌లకు తెలిపామన్నారు.

## నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ


కొయ్యూరు : రాజేంద్రపాలెంలో ఎంపిడిఒ కార్యాలయానికి వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించనున్నట్లు గిరిజన ఉపాధ్యాయులు సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు ఎస్.సన్యాసిరావు, కమిటీ సభ్యులు బి.రమేష్‌లు తెలిపారు. ఈ మేరకు వారు విలేకరులతో మాట్లాడుతూ పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, విశ్రాంత న్యాయమూర్తి జయసూర్య, ప్రజా గాయకుడు వంగపండు తదితరులు ఈ విగ్రహావిష్కరణ చేస్తారన్నారు. కావున ఈ విగ్రహావిష్కరణకు అందరూ పాల్గని విజయవంతం చేయాలన్నారు.

## తీరనున్న వసతి సమస్య

కొయ్యూరు : చిట్టెంపాడు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వసతి సమస్య తీరనుంది. ప్రభుత్వం విద్యార్థులు సౌకర్యార్థం నూతన భవన నిర్మాణానికి రూ.1.7కోట్లు మంజూరు చేసింది. భవన నిర్మాణానికి స్థలం లేకపోవడం వల్ల కొంత జాప్యం చేటుచేసుకుంది. పాడైన పాత భవనాలను తొలగించి వాటి స్థానంలో నూతన భవనం నిర్మించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పొక్లెయిన్‌తో పాత భవనాలను ఇటీవల తొలగించారు. నూతన భవన నిర్మాణానికి భూమిని చదును చేస్తున్నారు.

# చిత్రభాను

## అజ్ఞాతవాసి టీజర్ అప్డేట్స్ .. ఫ్యాన్స్‌కి పండగే!



జల్సా, అత్తారింటికి దారేది లాంటి బ్లాక్‌బస్టర్ హిట్ సినిమాలతో పవన్ కళ్యాణ్, త్రివిక్రమ్‌ల కాంబినేషన్‌కి ఫుల్ క్రేజ్ ఉంది. ఇప్పుడు ఈ క్రేజీ కాంబినేషన్లో రూపొందుతున్న అజ్ఞాతవాసిచిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ అంచనాలకు తగ్గట్లే.. ఇటీవల విడుదలైన అజ్ఞాతవాసి ఫస్ట్‌లుక్ సోషల్ మీడియాలో సరికొత్త ట్రెండ్స్ నమోదు చేసింది. కాగా ప్రస్తుతం ఈ మూవీ షుటింగ్ చివరి దశలో ఉండటంతో అజ్ఞాతవాసి టీజర్ ఎప్పుడా అని మెగా అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే పవర్ స్టార్ ఫ్యాన్స్‌ని ఖుషీ చేసేందుకు ఈ మూవీ టీజర్‌ను డిసెంబర్ 9న విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తుంది. ఈ మూవీలో పవన్ కళ్యాణ్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా కనిపిస్తుండగా.. పవన్ సరసన అనుఇమ్మాన్యుయేల్, కీర్తి సురేష్ జంటగా నటిస్తున్నారు. సంక్రాంతి కానుకగా.. జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న అజ్ఞాతవాసి రిలీజ్‌కి ముందే సంచలన రికార్డ్స్ నమోదు చేస్తుంది. ఈ మూవీని ఓవర్సీస్‌లో 209 లొకేషన్లలో విడుదల చేస్తుండగా.. బాహుబలి, ఖైదీ నెం.150 సినిమాలను ఇంతకంటే తక్కువ లొకేషన్లలో రిలీజ్ చేయడంతో విదేశాల్లో అత్యధిక లొకేషన్ల రిలీజ్ అవుతున్న తొలి చిత్రంగా అజ్ఞాతవాసి రికార్డు నమోదు చేసింది. ఈ చిత్రానికి తమిళ యువ సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తుండగా.. ఈ నెలలో విజయవాడ లేక తిరుపతిలో అజ్ఞాతవాసి ఆడియో వేడికన భారీ స్థాయిలో నిర్వహించేందుకు మంచి డేట్ కోసం ఎదురుచూస్తున్నారు చిత్ర యూనిట్.

## దేశ ప్రజలంతా రాహుల్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు

### ఏఐసీసీ అధ్యక్షునిగా రాహుల్ ఎన్నికపట్ల హర్షం- టీడీపీ, బీజేపీ డ్రామాలాడుతున్నాయి



విశాఖపట్నం : 2019 ఎన్నికల్లో రాహుల్ గాంధీని అధ్యక్షునిగా అధికార పీఠంపై కనబడడమే మన అందరి ఆశయమని రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాస్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఎన్నికకు రంగం సిద్ధమౌతుండడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సంబంధిత కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ ఒక్కరే అభినంద నీయమని తెలుపుతూ పరస్పరం మిఠాయిలు తినిపించుకున్నారు. 2019 ఎన్నికల్లో రాజీవ్ గాంధీ నాయకత్వంలో యూపీఏ ప్రభుత్వం ఎన్నికల్లో పాల్గొని అఖండ మెజార్టీ సంపాదిస్తానిర ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు బెహరా భాస్కరరావు మాట్లాడుతూ రాహుల్ రాక కోసం దేశ ప్రజలంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని అన్నారు. రాహుల్ విజయానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, కొల్లా బత్తుల వెంగళరావు, సుధాకర్, గోవింద్, సత్యనారాయణ, హైదర్ అలీ సింకా, కాంగ్రెస్ కార్యకర్తలుపాల్గొన్నారు.







# నా దగ్గర చిల్లిగవ్వ కూడా లేదు



అంబాలా : గుర్మీత్ రామ్ రహీమ్ దత్త పుత్రిక, పంచకుల అల్లర్ల కేసులో విచారణ ఎదుర్కొంటున్న హనీ ప్రీత్ ఇన్సాన్.. ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. పంచకుల అల్లర్ల కేసును వాదిస్తున్న ముగ్గురి లాయర్లకు ఫీజు ఇచ్చేందుకు తన దగ్గర ఒక్కరూపాయి కూడా లేదని హనీప్రీత్ ఇన్సాన్ జైలు అధికారులకు లేఖ రాశారు. పంచకుల అల్లర్ల తరువాత సీజ్ చేసిన తన బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బు డ్రా చేసుకునే సదుపాయాన్నికల్పించాలని ఆమె జైలు అధికారులకు కోరారు.

డేరా సచ్చాసౌధా మాజీ చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు రేప్ కేసులో 20 పంచకుల కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ సమయంలో జరిగిన అల్లర్లకు హనీప్రీత్ సూత్రధారిగా పోలీసులు భావిస్తున్నారు. ఈ అల్లర్ల కోసం హనీ ప్రీత్ రూ. 2 కోట్లు ఖర్చు చేసినట్లుగా అధికారులు భావిస్తున్నారు. ఈ కేసును సిట్ అధికారులు ప్రత్యేకంగా విచారణ చేస్తున్నారు.

ఈ నేపథ్యంలోనే తన లాయర్లకు ఫీజు చెల్లించేందుకుతన వద్ద ఒక్క రూపాయి కూడా లేదని.. సీజ్ బ్యాంక్ అకౌంట్ల నుంచి డబ్బును డ్రా చేసుకునే అవకాశాన్ని కల్పించాలంటూ ఆమె జైలు అధికారులను కోరారు.

పంచకుల అల్లర్ల తరువాత 38 రోజులు పాటు హనీప్రీత్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. ఈ సమయంలోనే డేరాకు సంబంధించిన బ్యాంక్‌కు ఖాతాలతో పాటు హనీప్రీత్ బ్యాంక్ ఖాతాలను అధికారులు సీజ్ చేశారు.

# ఫలితం ముంగిట కోహ్లీసేన !

## నాలుగో రోజు మలుపులు తిరిగిన ఆట



దిల్లీ: ఫిరోజ్‌షా కోట్లా వేదికగా శ్రీలంకతో జరుగుతున్న చివరి టెస్టులో భారత్ ఫలితం దిశగా పయనిస్తోంది. చివరి రోజు మరో 7 వికెట్లు పడగొడితే చాలు 2-0 సిరీస్ కోహ్లీసేన వశమవుతుంది. నాలుగో రోజు, మంగళవారం ఆట అనేక మలుపులు తిరిగింది. మూడో రోజు లంక బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్ టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో పూర్తిగా మారిపోయింది. బౌలింగ్‌కు సహకరించింది. ఐనా పట్టు విడువని కోహ్లీసేన మరోసారి దుమ్మురేపింది.

లంకేయుల తొలి ఇన్నింగ్స్ 373 వద్ద ముగిసింది. ఓవర్‌నైట్ స్కోరు 356/9తో నాలుగో రోజు ఆట ప్రారంభించిన ఆ జట్టు మరో 26 పరుగులకే ఆలౌటైంది. సారథి చండిమాల్ (164; 361 బంతుల్లో 21స4, 1స6) కెరీర్‌లో అత్యుత్తమ స్కోరు నమోదు చేశాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌ను భారత్ 246/5కు డిక్లేర్ చేసి తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో లంకకు 410 పరుగుల లక్ష్యం నిర్దేశించింది. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన పర్యాటక జట్టు ఆట ముగిసే సరికి 31/3తో నిలిచింది. 379 పరుగుల దూరంలో నిలిచింది. ధనంజయ డిసిల్వా (13; 30 బంతుల్లో 1స6), ఏంజెలో మాథ్యూస్ (0) క్రీజులో ఉన్నారు.

### తెలివిగా టీమిండియా బ్యాటింగ్

బ్యాటింగ్‌కు అనుకూలించని పిచ్‌పై రెండో ఇన్నింగ్స్‌లో కోహ్లీసేన తెలివిగా ఆడింది. 163 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో బరిలోకి దిగిన భారత్‌లో శిఖర్ ధావన్ (67; 91 బంతుల్లో 5స4, 1స6), విరాట్ కోహ్లీ (50; 58 బంతుల్లో 3స4), రోహిత్ శర్మ (50 నాటౌట్; 49 బంతుల్లో 5స4) అర్ధశతకాలు సాధించారు. ఛతేశ్వర్ పుజారా (49; 66 బంతుల్లో 5స4) త్రుటిలో అర్ధశతకం చేజార్చుకున్నాడు. పిచ్‌లో మార్పుతో టీమిండియా 10 పరుగులకే ఓపెనర్ మురళీ విజయ్ (9) వికెట్ చేజార్చుకుంది. అతడు లక్మల్ బౌలింగ్‌లో డిక్వెలాకు క్యాచ్ ఇచ్చాడు. మూడో స్థానంలో వచ్చిన అజింక్య రహానె (10) ఆకట్టుకోలేదు. పరుగులు చేసేందుకు ఇబ్బంది పడి జట్టు స్కోరు 29 వద్ద పెరీరా బౌలింగ్‌లో సండకన్‌కు క్యాచ్ ఇచ్చాడు.

### దారిచూపిన విరాట్

క్రీజులోకి వచ్చిన పుజారా వేగంగా ఆడగా ధావన్ ఆచితూచి ఆడాడు. అనూహ్యంగా 106 పరుగుల వద్ద పుజారా(49) ఔటయ్యాడు. ధావన్‌తో కలిసి కోహ్లీ సింగిల్స్, డబుల్స్ తీస్తూ స్కోరు బోర్డును కదిలించాడు. జట్టు స్కోరు 144 వద్ద కోహ్లీ ఔటయ్యాడు. రోహిత్ అర్ధశతకం పూర్తైన వెంటనే విరాట్ ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాడు. అప్పటికి భారత్ 52.2 ఓవర్లకు 246/5తో ఉంది.

## స్వల్ప నష్టాలతో

# ముగిసిన మార్కెట్లు



ముంబయి: దేశీయ మార్కెట్లు నేడు స్వల్ప నష్టాలతో ముగిశాయి. రేపు జరగబోయే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య పరపతి విధాన సమీక్ష నేపథ్యంలో మంగళవారం నాటి ట్రేడింగ్‌లో మదుపర్లు అప్ర మత్తత పాటించారు. దీంతో ఆరంభ ట్రేడింగ్ నుంచే సూచీలు నష్టాల బాట పట్టాయి. అయితే బ్యాంకింగ్ షేర్ల అండతో కాస్త కోలుకున్నప్పటికీ నష్టాలు మాత్రం తప్పలేదు. మార్కెట్ ఆద్యంతం వూగిసలాడిన సూచీలు చివరకు స్వల్ప నష్టాలతో ముగిశాయి.

మదుపర్ల లాభాల స్వీకరణ, ఆసియా మార్కెట్ల బలహీన సంకేతాలతో ఈ ఉదయం 69 పాయింట్ల నష్టంతో 32,800 వద్ద సెన్సెక్స్ ట్రేడింగ్‌ను ప్రారంభించింది. ఒక దశలో 150 పాయింట్ల వరకూ కోల్పోయిన సూచీ.. చివరి గంటల్లో కాస్త కోలుకుంది.

మార్కెట్ ముగిసే సమయానికి 67 పాయింట్లు నష్టపోయి 32,802 వద్ద స్థిర పడింది. అటు నిఫ్టీ కూడా స్వల్పంగా 9 పాయింట్ల నష్టంతో 10,118 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 64.41గా కొనసాగుతోంది.

జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బజాజ్ ఫైనాన్స్, యస్‌బ్యాంక్, రిలయన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు లాభపడగా.. విప్రో, హీరోమోటార్స్, ఓఎన్‌జీసీ, టెక్‌మహింద్రా, టాటాస్టీల్ షేర్లు నష్టపోయాయి.

# పోలవరంపై చంద్రబాబుకు గడ్కరీ హామీ

దిల్లీ: పోలవరం ప్రాజెక్టును తప్పకుండా 2019 నాటికి పూర్తి చేయడానికి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, ఈ విషయంలో ఎలాంటి సందేహాలకు తావు లేదని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ.. ఏపీ సీఎం చంద్రబాబకు హామీ ఇచ్చారు. ప్రాజెక్టుకు రూ.381 కోట్లు విడుదల చేయడానికి తాజాగా ఉత్తర్వులు ఇచ్చినట్లు గడ్కరీ సీఎంకు చెప్పారు. కొరియా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ పోలవరం వివాదంపై ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రాజెక్టుపై ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులతో గడ్కరీ ఈరోజు సమావేశం ఏర్పాటు చేసినందున దక్షిణ కొరియా బూసాన్ నుంచి ఫోన్ చేసిన ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఉన్న ప్రాధాన్యతను స్పష్టం చేశారు. ఇదే విషయంపై గడ్కరీతో మాట్లాడేందుకు ముఖ్యమంత్రి తన కొరియా పర్యటనకు ముందే ప్రయత్నించగా. ఆయన లండన్ పర్యటనలో ఉన్నందున సాధ్యపడలేదు. పునరావాసం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఖర్చు చేసిన రూ.2,800 కోట్లు రాష్ట్రానికి ఇవ్వాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు .. గడ్కరీకి విజ్ఞప్తి చేశారు.

పోలవరం నిర్మాణానికి కేంద్రం నుంచి పూర్తి సహకారం ఉంటుందని.., సమస్యలన్నీ త్వరలోనే పరిష్కరిస్తామని ముఖ్యమంత్రికి హామీ ఇచ్చిన గడ్కరీ, ఈ రోజు కొందరు కాంగ్రెస్ నేతలు పోలవరం విషయంలో తనను కలిస్తే వారితో కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసినట్లు వెల్లడించారు.







చదవండి! చదివించండి!!

విజయభాను


# ఆ ఆరు సేవలకు సమీపిస్తున్న ఆధార్ గడువు



దిల్లీ: వివిధ సేవలకు ఆధార్ అనుసంధానాన్ని కేంద్రం తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. ఆయా సేవలను నిరంతరాయంగా పొందాలంటే ఆధార్ నంబర్‌ను తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలి.

అయితే ప్రస్తుతం ఆరు సేవలకు కేంద్రం విధించిన ఆధార్ అనుసంధానం గడువు సమీపిస్తోంది. వీటిలో ఐదింటికి ఈ నెలాఖరు అంటే డిసెంబర్ 31 చివరి తేదీ.

బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డులు, మ్యూచువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్ పాలసీలు, పోస్ట్ ఆఫీస్ స్కీమ్‌లకు డిసెంబర్ 31తో ఆధార్ అనుసంధానం గడువు ముగియనుంది. ఇక మొబైల్ నంబర్లతో ఆధార్ అనుసంధానం గడువు వచ్చే ఏడాది ఫిబ్రవరి 6గా ఉంది. నిర్ణీత గడవులోగా వాటికి ఆధార్ అనుసంధానం చేసుకోకపోతే ఆ సేవలను పొందే అవకాశం ఉండదు.

అయితే అధార్‌ను తప్పనిసరి చేయడానికి సుప్రీంకోర్టు అంగీకరిస్తే పాన్-ఆధార్ అనుసంధానం చేసుకునే గడువును పెంచే అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు.

పాన్-ఆధార్ అనుసంధానానికి అవసరమైతే మూడు నుంచి ఆరు నెలల పాటు అదనపు గడువు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

దేశంలో 33 కోట్ల పాన్‌కార్డులుండగా.. నవంబర్ వరకూ 13.28 కోట్ల మంది పాన్‌కార్డును ఆధార్‌తో లింక్ చేసుకున్నారు.

# అంతర్ విశ్వవిద్యాలయ బ్యాడ్మింటన్ పోటీలకు గీతం జట్టు

## గీతం స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె. రామకృష్ణా రావు



సాగర్‌నగర్ : ఈ ఏడాది డిసెంబర్ 6 నుంచి 9వ తేది వరకు గుంటూరు లోని కె.ఎల్. విశ్వ విద్యాలయం పర్యవేక్షణలో జరగనున్న దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ బ్యాడ్మింటన్ (పురుషుల) పోటీలలో పాల్గొనే గీతం విశ్వ విద్యాలయం జట్టును ఎంపిక చేసినట్లు స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి కె. రామ కృష్ణా రావు తెలిపారు. జట్టులో ఎమ్.అశ్రాఫుల్, ఎల్.సతీష్, ఎస్.ఎమ్. ముస్సిఫారుద్దీన్, సిహెచ్. గోపాల్ ప్రభాత్, ఆర్.రోహణ ఎన్.యశ్వంత్ తేజ్, సభ్యులుగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. జట్టు మేనేజర్‌గా ఫిజకల్ ఎడ్యుకేషన్ విభాగం సహాయి డైరక్టర్ ఆర్.మురళీధర్ రావు వ్యవహరిస్తారని తెలిపారు.

# 65వ వార్డు సమస్యల పరిష్కారానికి చర్యలు

## జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: జివియంసి పరిధిలోని ఐదవ జోన్ 65వ వార్డు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా మంగళవారం ఆయన పంచవటి టౌన్‌షిప్ ప్రాంతాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకొన్నారు. త్రాగునీటి సరఫరాకు ప్రత్యేక పైపులైను, రహదారి మరమ్మత్తులు, సూయాజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ క్లీనింగ్ పై సహకరించాలని పంచవటి టౌన్‌షిప్ ప్రతినిధి పాత్రో కోరగా సాధ్యాసాధ్యాలు పరిశిలించాలని యస్.ఇ ప్రసాదరాజు, జోనల్ కమిషనర్ సోమన్నారాయణలను ఆదేశించారు. అనంతరం అక్కిరెడ్డి పాలెం రోడ్, స్మశాన వాటికలను పరిశీలించి పలు సూచనలు చేశారు. స్థానికులు దోమల బెడద, రహదారి ఏర్పాటు, వీధిదీపాల గురించి చేసిన విజ్ఞప్తులకు స్పందించి రహదారికి అంచనాలు రూపొందించాలని పేర్కొన్నారు. విధిదీపాలను సత్వరం ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్‌ను ఆదేశించారు. స్మశాన వాటికకు ప్రహరీ నిర్మాణం, మౌళిక సదుపాయాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని యస్.ఇని ఆదేశించారు. అనంతరం తుంగ్లాం నీటి కుంటను సుందరీకరించిన పనులను పరిశీలించారు. ఎండాడ నీటి కుంట ఆధునీకరణ వలన ప్రజలకు ఎంతో ఉపయోగపడుతోందని, తుంగ్లాం ట్యాంక్ ఆధునీకరణ వలన గ్రామస్తులు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. సత్వరం పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. వాకింగ్ ట్రాక్ చుట్టూ విద్యుత్ దీపాలు వేయాలని కోరగా అంగీకారం తెలిపారు. పర్యటనలో జోనల్ కమిషనర్ సోమన్నారాయణ, యస్.ఇ ప్రసాదరాజు, ఇ.ఇ నాగేశ్వరరావు, రాజారావు, ఏ.యం.ఓ.హెచ్ డా.యస్ జయరాం, ఏసిపి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.








VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com